


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను


విశాఖపట్నం, మంగళవారం 12-01-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 106 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# రెండో ఏడాది 'అమ్మఒడి' ప్రారంభం

## ప్రతి బిడ్డకు అమ్మఒడి శ్రీరామరక్ష..

## రెండో ఏడాది చెల్లింపులు కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్

## 44,48,865 మంది తల్లుల ఖాతాల్లోకి రూ.6,673 కోట్లు



నెల్లూరు: నవరత్నాల హామీల్లో అత్యంత కీలకమైన 'జగనన్న అమ్మ ఒడి' రెండో ఏడాది చెల్లింపులను నెల్లూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి పిల్లలు గొప్ప చదువులు చదవాలన్నదే లక్ష్యమని తెలిపారు. అమ్మఒడి పథకం ద్వారా 45 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి బిడ్డకు అమ్మఒడి శ్రీరామరక్ష అని, 19 నెలల పాలనలో చదువుల విప్లవం తీసుకొచ్చామని సీఎం పేర్కొన్నారు.

**ఆ పరిస్థితులను పాదయాత్రలో చూశా..**

"చదివించే స్తోమత లేక తమ పిల్లలను కూలి పనులకు పంపించే పరిస్థితులను నా పాదయాత్రలో చూశా. అధికారంలోకి వచ్చాక పిల్లలను బడికి పంపిస్తే రూ.15వేలు సాయం అందించాం. వరుసగా రెండో ఏడాది కూడా అమ్మఒడి పథకం అమలు చేస్తున్నాం. అమ్మఒడి రెండో విడత ద్వారా రూ.6,673 కోట్లు అందిస్తున్నాం. నేరుగా తల్లుల ఖాతాల్లోనే డబ్బు జమ చేస్తున్నాం. అదనంగా

తరువాయి 2లో..

# ఫ్రంట్‌లైన్ యోధుల టీకా ఖర్చు కేంద్రానిదే

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడి



దిల్లీ: కరోనా కోరల నుంచి విముక్తి కల్పించే టీకా పంపిణీ కార్యక్రమం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. తొలి దశలో భాగంగా మూడు కోట్ల మంది ఆరోగ్య సిబ్బంది, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు టీకా ఇవ్వనున్నారు. అయితే ఈ ఖర్చంతా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని, రాష్ట్రాలపై ఎలాంటి భారం పడదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు.

వ్యాక్సిన్ పంపిణీ సన్నాహాలపై నేడు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వర్చువల్ సమావేశంలో మోదీ భేటీ అయ్యారు. టీకా పంపిణీ ఏర్పాట్లపై సీఎంలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు కోట్ల టీకాల పంపిణీ తర్వాత మరోసారి సీఎంలతో భేటీ అవుతానని తెలిపారు. తదుపరి కార్యాచరణపై ఆ సమావేశంలో చర్చిద్దామని చెప్పారు. ఇక తొలి దశలో ప్రయివేటు లేదా ప్రభుత్వ రంగాలకు చెందిన 3 కోట్ల మంది కరోనా యోధులకు టీకా ఇస్తామన్నారు. అయితే వీరిలో ప్రజా ప్రతినిధులు ఉండబోరని మోదీ స్పష్టం చేశారు. రెండో దశలో 50ఏళ్ల పైబడిన వారికి, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న

తరువాయి 2లో..

# ఏపీ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ నిలిపివేత

అమరావతి: ఏపీలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను హైకోర్టు నిలిపివేసింది. ప్రజారోగ్యం దృష్ట్యా ఎన్నికల షెడ్యూల్‌ను నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. వ్యాక్సినేషన్‌కు ఆటంకం కలగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెల్లడించింది. పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను స్వీకరించిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున ఏజీ, ఎస్ఈసీ తరఫున న్యాయవాది అశ్వనీకుమార్ రెండు గంటలపాటు వాదనలు వినిపించారు. ఏకకాలంలో, ఎన్నికలు, కరోనా వ్యాక్సిన్ కష్టమవుతుందని ఏజీ కోర్టుకు వివరించారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం ఎన్నికల షెడ్యూల్‌ను నిలిపివేసింది. ఎన్నికల షెడ్యూల్‌పై ఎస్ఈసీ నిర్ణయం సహేతుకంగా లేదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ అభిప్రాయాన్ని ఎస్ఈసీ పరిగణనలోకి తీసుకోలేదని వ్యాఖ్యానించింది. ఎస్ఈసీ నిర్ణయం ఆర్టికల్స్ 14,21ని ఉల్లంఘించినట్లు ఉందని తెలిపింది.

తాజా తీర్పు నేపథ్యంలో డివిజనల్ బెంచ్‌కు వెళ్లాలని ఎస్ఈసీ నిర్ణయించింది.

ఈ నెల 8న ఎస్ఈసీ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఎస్ఈసీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రప్రభుత్వం హైకోర్టుకు వెళ్లింది.

# అమ్మ ఒడి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు



విశాఖపట్నం, మధురవాడ : భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ పరిధిలో గల చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో జగనన్న అమ్మ ఒడి రెండో విడత కార్యక్రమాన్ని మదురవాడలోని చంద్రంపాలెం స్కూల్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మాత్యులు,విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కురసాల కన్నబాబు,

తరువాయి 2లో..

# వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఖరారు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఖాళీ అయిన స్థానానికి అధికార వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని ఖరారు చేసింది. మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీతను అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా ఆమె బీఫామ్ అందుకున్నారు. తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు సోమవారం సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సునీత వెంట బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పోతుల సురేష్ ఉన్నారు. కాగా మండలిలో ఖాళీగా ఉన్న ఓ స్థానానికి ఇదివరకే నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. గతంలో

తరువాయి 2లో..

# విద్యుత్ టారిఫ్ పై ప్రజాభిప్రాయ సేకరణ

**- ఈనెల 18 నుంచి 20 వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహణ**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభ్యంతరాల స్వీకరణ - నాగలక్ష్మి సెల్వరాజన్, సిఎండి, ఏపీఈపీడీసీఎల్**





విశాఖపట్నం : విద్యుత్ చార్జీల (టారిఫ్) పై ఈ నెల 18వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) వారు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ కార్పోరేట్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ ఏర్పాట్లను సిఎండి సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ 2021-22 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు మరియు రిటైల్ ధరలపై నివేదికలను విద్యుత్ పంపిణీ సంస్థలు ఏపీఈఆర్సీకి సమర్పించాయన్నారు. వీటిపై ఈ నెల 18 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కరోనా (కోవిడ్-19) మహమ్మారిని దృష్టిలో ఉంచుకొని మూడు విద్యుత్ పంపిణీ సంస్థల (ఏపీఈపీడీసీఎల్, ఏపీసిపిడిసిఎల్, ఏపీఎస్పీడీసీఎల్) కు సంబంధించిన బహిరంగ విచారణలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విశాఖపట్నం నుంచే జరుగుతాయని వివరించారు. ఈ సదస్సుల్లో ఏపీఈఆర్సీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఏపీ ట్రాన్స్కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీసిపిడిసిఎల్, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులు ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుండి ఒంటి గంట వరకు మరియు రెండు గంటల నుండి సాయంత్రం 4.30 వరకు జరుగుతాయన్నారు. ఈ మూడు రోజుల్లో ప్రతి రోజు అన్ని డిస్కంల టారిఫ్ ఫైలింగ్ కు సంబంధించిన సూచనలు/ అభ్యంతరాలు/అభిప్రాయాలను అభ్యంతరదారుల నుంచి స్వీకరిస్తామని చెప్పారు. అభ్యంతరదారులు తమ పరిధిలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయం/డివిజన్ కార్యాలయం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనవచ్చన్నారు. ప్రతి రోజు ముందుగా నమోదు చేసుకున్న అభ్యంతరదారుల అభ్యంతరాలు విన్న తరువాత, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి అనుమతితో నమోదు చేసుకోని వారి అభ్యంతరాలు కూడా వింటామని స్పష్టం చేశారు. బహిరంగ విచారణలని ప్రజలు వీడియో ద్వారా వీక్షించడానికి ప్రత్యక్ష ప్రసారం (లైవ్ స్ట్రీమింగ్) అందుబాటులో ఉంటుందన్నారు. దిగువ పేర్కొన్న http://www.eliv-eevents.com/apercpublichearing లింకు ద్వారా ప్రత్యక్ష ప్రసారం పొందవచ్చన్నారు.




# స్పందనకు 25 వినతులు

శ్రీకాకుళం : స్పందన కార్య క్రమానికి 25 వినతులు అందా యని జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి పేర్కొ న్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని స్పందన విభాగంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి పలువురు ఫోన్ చేస్తూ తమ సమస్యలను డి.ఆర్.ఓకు వివరించారు. ముందుగా మెళియాపుట్టి మండలం కొసమాల నుండి యస్.గణేశ్వరరావు ఫోన్ చేసి మాట్లాడుతూ ఇంటి స్థలాల పంపిణీలో అక్రమాలు జరిగాయని, దీంతో అసలైన లబ్ధిదారులకు కాకుండా ఇతరులకు కేటాయిస్తున్నారని ఫిర్యాదు చేసారు. జలుమూరు మండలం కరవంజ నుండి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపునేస్తం డబ్బులు ఇంతవరకు పడలేదని, కావున దానిపై తగు చర్య తీసుకోవాలని కోరారు. యల్.యన్.పేట మండలం స్కాట్ పేట నుండి ఐ.నరేష్ ఫోన్ చేస్తూ గత 30 ఏళ్ల నుండి తమ ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు మంజూరుచేయాలని కోరారు. ఆమదాలవలస మండలం దూసి నుండి ఎ.లక్ష్మీ మాట్లాడుతూ గత మూడు మాసాలుగా తనకు రేషన్ మంజూరుచేయడం లేదని, దీనిపై తగు చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఇచ్ఛాపురం మండలం ఇనిసిపేట నుండి గోపాలరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా డబ్బులు ఇంతవరకు మంజూరుకాలేదని, కావున దానిని మంజూరుచేయాలని ఫిర్యాదు చేసారు. అదే మండలం పురుషోత్తపురం గ్రామం నుండి డి.మోహనరావు ఫోన్ చేస్తూ తహశీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న తనకు గత 3 మాసాల నుండి జీతాలు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేసారు. నరసన్నపేట మండలం బోరిగివలస నుండి వి.అనసూయమ్మ మాట్లాడుతూ తనకు వితంతు పింఛను మంజూరుకాలేదని ఫిర్యాదు చేసారు. పోలాకి మండలం ధీర్ఘాసి నుండి కె.భూమిక మాట్లాడుతూ తనకు అమ్మఒడి డబ్బులు తన ఖాతాలో జమకాలేదని ఫిర్యాదు చేసారు. పొందూరు మండలం కొల్లి పేట నుండి కె.గోవిందరావు మాట్లాడుతూ తన ఇంటికి సంబంధించిన బిల్లులు ఇంతవరకు మంజూరు చేయలేదని ఫిర్యాదు చేసారు. కొత్తూరు మండలం పారాపురం నుండి జి.ఉషారాణి మాట్లాడుతూ తనకు ఇంటిస్థలం మంజూరు చేయాలని కోరారు. మందస మండలం వింభుగాం నుండి పి.మాధవి మాట్లాడుతూ పి.ఎం. కిసాన్ మొదటి విడత డబ్బులు వచ్చాయని, కాని రెండు, మూడు విడతల డబ్బులు మంజూరు కాలేదని ఫిర్యాదు చేసారు. మందస మండలం హరిపురం నుండి పి.సాయికుమార్ మాట్లాడుతూ తన తండ్రి లారీ ప్రమాదంలో గత మాసంలో మరణించారని, కాని తనకు రావాలసిన డబ్బులు ఇంత వరకు రాలేదని ఫిర్యాదు చేసారు. కావున అధికారులు తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయపు హెచ్ సెక్షన్ నుండి జె.చలమయ్య, స్పందన విభాగం సూపర్ వైజర్ బి.వి.భాస్కరరావు, ఇతర రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- డి.ఆర్.ఓ బి.దయానిధి



## ప్రతీ అమ్మ కళ్లలో ఆనందాన్ని చూడడమే మన ముఖ్యమంత్రి లక్ష్యం...

### రెండవ విడత అమ్మ ఒడి పథకాన్ని ప్రారంభించిన నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్....



నర్సీపట్నం : ప్రతి తల్లి తన బిడ్డను మంచి చదువులు చదివించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ఆలోచనతో వుంటుందని,

ఆమె కలలను సాకారం చేస్తూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకాన్ని ప్రారంభించారని శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం లో శాసనసభ్యులు రెండో విడత అమ్మ ఒడి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా వారి అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ 18 నెలల కాలంలో వందకు పైగా పలు సంక్షేమ పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు.కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. తన సుదీర్ఘ పాదయాత్రలో అమ్మలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని వారి పిల్లల చదువు నిమిత్తం అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టి వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ను మనబడి -నాడు-నేడు పథకం కింద మూడు దశలలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించడం జరుగు తుందన్నారు. ప్రాథమిక స్థాయి నుండి ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. బాలికల డ్రాపౌట్స్ తగ్గించడానికి పాఠశాలలలో టాయిలెట్స్ నిర్మాణాలతో ప్రత్యేక పారిశుద్ధ్యాన్ని , నిరంతరం నీటి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. జగనన్న గోరుముద్ద పథకం కింద నాణ్యమైన పోషకాహారాన్ని మంచి మెనూ ప్రకారం అందిస్తున్నారన్నారు. అన్ని ప్రీ ప్రైమరీ స్కూల్స్ ,అంగన్వాడి స్కూల్స్లో ఆంగ్ల బోధన ఫిబ్రవరి నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. విద్యా దీవెన పథకం కింద డిగ్రీ ,మెడిసిన్, ఇంజనీరింగ్ ,పాలిటెక్నిక్, అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు.

వసతి దీవెన పథకం లో వసతి కల్పించడంతోపాటు, భోజనం , రవాణా ఖర్చు అందిస్తున్నారన్నారు. చదువుకు పేదరికం అడ్డు రాకూడదన్న ఉద్దేశంతో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. రెండవ విడత అమ్మ ఒడి పథకం కింద నర్సీపట్నం నియోజకవర్గం 4 మండలాలు నర్సీపట్నం , మాకవరపాలెం , నాతవరం, గొలుగొండ, నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి కి సంబంధించి 35,724 మంది (అమ్మలకు) లబ్ది దారులకు మొత్తం రూ 53,60,70,000/- వారి ఖాతా లలో జమ అవుతున్నదన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు చెక్కును అందజేశారు. రెండో విడత అమ్మ ఒడి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద బొడ్డేపల్లి జడ్పిహెచ్ఎస్కూల్లో పదవ తరగతి చదువుతున్న షణ్ముఖప్రియ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పై ఆంగ్లంలో మాట్లాడి శాసన సభ్యుల నుండి ప్రశంసలందుకున్నది.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ పి కనకారావు, నియోజకవర్గ నాలుగు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మెప్మా, మున్సిపాలిటీ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ , వార్డు సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## జోగుంపేట హైస్కూల్‌లోఘనంగా అమ్మఒడి కార్యక్రమం



గొలుగొండ : మండలంలో జోగుంపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎవిఎస్ఎస్.మూర్తి, పాఠశాల చైర్మన్ లాలం సత్యనారాయణ, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మృదిబాసిని, చైర్మన్ శ్రీనివాస్, స్థానిక వైసిపి నాయకులు జక్కు అప్పలస్వామినాయుడు తదితరులు ఆధ్వర్యంలో రెండో విడత అమ్మఒడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పటానికి పాలాభిషేకంతో ప్రారంభించారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూర్తి మాట్లాడుతూ ఇది వరకే అమ్మఒడి తల్లుల యొక్క ఖాతాలో జమ అయి ఉండేది కానీ పరిస్థితులు అనుకూలంగా లేక 9వ తేదీన ఇవ్వాల్సిన అమ్మఒడి 11వ తేదీన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే డిఎంఎల్ కొరకు వెయ్యి రూపాయల మినహా చేసి 14వేలు తల్లులకు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిటికెల వరహాలబాబు, లాలం స్వామినాయుడు, మండల వైసిపి మహిళా అధ్యక్షురాలు ఎన్.వెంకటలక్ష్మీ, స్థానిక వైసిపి ఎంపిటిసి అభ్యర్థి జె.నాగమణి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ లాలం సత్యనారాయణ, శ్రీనివాస్, వైసిపి నాయకులు జక్కు అప్పలస్వామినాయుడు, జోగుంపేట సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్హులకు వాలంటీర్ పోస్టులు ఇవ్వాలని ధర్నా



కొయ్యూరు : మండలకేంద్రంలో పీసా కమిటీ పాడేరు డివిజన్ అధ్యక్షులు, దొండా ప్రసాద్ ఆధ్వర్యంలో అర్హులకు వాలంటీర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా చేశారు. ముందుగా అల్లూరి కూడలి జంక్షన్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ఎంపిడిఒ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసుకుంటూ మండల పరిషత్ కార్యాలయం చేరుకున్నారు. అనంతరం అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కొయ్యూరు మండలంలో వాలంటీర్ల నియామకంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూల పేరుతో మభ్య పెట్టారన్నారు. మూలపేటలో రామలక్ష్మి, కారాంగి లావణ్య మూలపేట గ్రామానికి చెందిన అర్హులైన వీరికి అవకాశం కల్పించలేదన్నారు. అర్హులైన వీళ్ళందరికీ వెంటనే వాలంటరీ ఉద్యోగాలు ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు. కొంతమంది వైసీపీ నాయకులు చెప్పినట్లు ఎంపిడిఒ నడుచుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు కమిటీ మెంబర్ వంపురి రాజు, దూరి కృష్ణ, సర్ మూర్తి సూరిబాబు, గూడెం లక్ష్మణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయోధ్య రామమందిర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

నాతవరం : హిందువులుగా ఉన్న ప్రతీ ఒక్కరు అయోధ్య రామమందిర నిర్మాణంలో బాగస్వామ్యం కావాలని రామందిర ప్రచారకులు కోరారు.

ఈ మేరకు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. హిందు ధర్మం కాపాడేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణంలో ప్రతీ ఒక్క హిందువు భాగస్వాములు కావాలని సూచించారు.



మొదటి పేజీ తరువాయి

## రెండో ఏడాది 'అమ్మ ఒడి' ప్రారంభం



4 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. కార్పొరేట్ స్కూళ్లతో సమానంగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు అందజేస్తున్నాం. గోరుముద్ద పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని'' సీఎం జగన్ చెప్పారు.



**పరిస్థితులను మార్చేందుకే 'నాడు-నేడు'**

గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశాయని, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పేరుతో దోపిడీ జరిగేదన్నారు. పరిస్థితులను మార్చేందుకే ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. పాఠశాలకు విద్యార్థి రాకపోతే మొదటి రోజు ఫోన్‌లో మెసేజ్.. వరుసగా రెండు రోజులు రాకుంటే వాలంటీర్ నేరుగా ఇంటికొచ్చి విద్యార్థి యోగక్షేమాలు తెలుసుకుంటారని వెల్లడించారు.పిల్లలను పాఠశాలకు తీసుకొచ్చే బాధ్యత తల్లిదండ్రుల కమిటీలతో పాటు ఉపాధ్యాయులు, అధికారులు, వాలంటీర్లపై ఉందన్నారు. రాబోయే మూడేళ్లలో వంద శాతం పిల్లలు బడిబాట పట్టేలా చర్యలు తీసుకుంటామని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో టాయిలెట్లు శుభ్రంగా లేకపోతే 1902 నంబర్‌కు ఫోన్ చేయొచ్చని, గ్రామ సచివాలయాల్లోనూ ఫిర్యాదు చేయవచ్చని సీఎం సూచించారు.

**అమ్మఒడి పథకంలో వినూత్నమైన మార్పు..**

అమ్మఒడి పథకానికి టెక్నాలజీని సీఎం అనుసంధానం చేశారు. విద్యార్థులకు కంప్యూటర్ స్కిల్స్ పెంచేందుకు ల్యాప్‌టాప్ ఆఫర్ ప్రకటించారు. వచ్చే ఏడాది నుంచి 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఈ ఆఫర్ ప్రకటించారు. అమ్మఒడి డబ్బు వద్దనుకుంటే ల్యాప్‌టాప్ ఇస్తామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. 4 జీబీ ర్యామ్, 500 జీబీ హార్డ్‌డిస్క్, విండోస్ 10 ఓఎస్ ఫీచర్స్‌తో ల్యాప్‌టాప్ ఉంటుందన్నారు. మూడేళ్ల వారంటీతో కూడిన ల్యాప్‌టాప్‌లను విద్యార్థులకు అందిస్తాం. రాబోయే మూడేళ్లలో ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ సేవలు అందిచడంతో పాటు అండర్ గ్రౌండ్ ఇంటర్నెట్



కేబుల్‌ను ఏర్పాటు చేస్తాం. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మారుస్తున్నాం. వైఎస్ఆర్ పీపీ-1, పీపీ-2, ప్రీ ఫస్ట్ క్లాస్‌గా కొనసాగుతాయని'' సీఎం పేర్కొన్నారు.

**దేవుడిపై ప్రేమ ఉన్నట్టుగా డ్రామాలాడుతున్నారు..**

''దేవుడిపై భక్తి లేనివారు, ఆలయాల భూములను కాజేసిన వారు.. ఆలయాల్లో క్షుద్రపూజలు చేసినవారు. ఇప్పుడు దేవుడిపై ప్రేమ ఉన్నట్టుగా డ్రామాలాడుతున్నారు. కోవిడ్‌కు భయపడి చంద్రబాబు, లోకేష్ హైదరాబాద్‌లో దాక్కుంటారు. సామాన్యుల ప్రాణాలకు రక్షణ లేకుండా ఎన్నికలు నిర్వహించాలంటారు.. పేదింటి మహిళలకు ఇళ్ల స్థలాలు అందకుండా కేసులు వేస్తున్నారు. వ్యవస్థలో ఉన్న కోవర్టులు కూడా ప్రభుత్వాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఆలయాల్లో విగ్రహాలు పగలగొట్టారు.. రాబోయే రోజుల్లో బడులపై విధ్వంసం చేస్తారేమో. విద్రోహ శక్తుల పట్ల మనమంతా అప్రమత్తంగా ఉండాలని'' సీఎం జగన్ తెలిపారు.

అంతకు ముందు శ్రీవేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అమ్మఒడి పథకం ప్రారంభోత్సవ సభా ప్రాంగణానికి చేరుకున్న సీఎం.. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓ చిన్నారి ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అమ్మఒడి పథకానికి ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. పాదయాత్రలో చెప్పిన ప్రతిమాటను అక్షరాలా చేసి చూపిస్తున్న సీఎం జగన్ వరుసగా రెండో ఏడాది కూడా విజయవంతగా సంక్షేమపథకాలను అమలు చేస్తున్నారు.

## ఫ్రంట్‌లైన్ యోధుల టీకా ఖర్చు కేంద్రానిదే

50ఏళ్ల లోపువారికి ప్రాధాన్యమిస్తామన్నారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా కేవలం 2.5కోట్ల మంది మాత్రమే టీకా తీసుకున్నారని మోదీ అన్నారు. జులై నాటికి దేశంలో 30కోట్ల మందికి టీకా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే దాదాపు అన్ని జిల్లాల్లో వ్యాక్సినేషన్ డ్రై రన్ పూర్తయినట్లు వెల్లడించారు. టీకాలపై వదంతులు వ్యాపించకుండా రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే వ్యాక్సిన్లపై నిర్ణయం తీసుకున్నట్లు మోదీ తెలిపారు. ఇప్పటికే రెండు స్వదేశీ టీకాలకు అనుమతినివ్వగా.. మరో నాలుగు వ్యాక్సిన్లను కూడా త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. వ్యాక్సినేషన్‌పై రియల్ టైం డేటా అవసరమని చెప్పిన మోదీ.. టీకా తీసుకున్న ప్రతి ఒక్కరికీ డిజిటల్ సర్టిఫికేట్‌ను జనరేట్ చేయాలన్నారు. దీని వల్ల రెండో డోసు ఇవ్వడం సులభమవుతుందని చెప్పారు.

### వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఖరారు

టీడీపీ ఎమ్మెల్సీగా కొనసాగిన సునీత.. ఆ పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తీరును నిరశిస్తూ రాజీనామా చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీలో చేరారు. తాజాగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు అయ్యారు.

# వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు





విశాఖపట్నం : వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ మల్కాపురం జోన్ లో గుడివాడ అప్పన్న కాలనీ లో ఈ రోజు సంక్రాంతి సంబరాలు జరిగాయి. పిల్లలు గ్రామాన్ని నిర్మించి గ్రామాలలో ఎలా సంక్రాంతి జరుగుతుందో అలా చేసారు. హరిదాసు వేషంలో, రైతు, గ్రామా పెద్ద ప్రెసిడెంట్, బతుకమ్మ పాటలు, గ్రామీణ వాతావరణం ని ప్రతిబింబించే విధంగా నిర్వహించారు. పిల్లల తలిదండ్రులు పిల్లలు చేసిన పండుగలో భాగస్వాము లయ్యారు. ముఖ్యంగా ఇక్కడ వున్న వి సి సి ట్యూషన్ సెంటర్ పిల్లలు, ట్యూటర్ కృష్ణవేణి పిల్లలలో ఇటువంటి ఆలోచనలు రావడానికి కారణం అయ్యారు. పండుగలు అంటే అందరూ కలిపి చేసుకొనేవి అనేది పిల్లలకు చిన్నప్పుడు నుంచి అలవాటు చేయడం. గ్రామాల్లో వుండే పిల్లలకు ఆ అనుభవం వున్నా పట్టణంలో వున్న పిల్లలకు ఇటువంటి అనుభవం వుండదు. పంటలు చేతికి వచ్చే టైం లో సంక్రాంతి జరుపుతారు.

కాబట్టి పశువులు, వ్యవసమకి ఉపయోగించే పరికరాలను శుభ్రం చేయడం, అలంకరించడం, కుటుంబములో భాగంగా చూడడం ఈ సందర్భంగా పెద్దలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్తానిక ఐద్వా నాయకులు విమల, ట్రేడ్ యూనియన్ నాయకులు లక్ష్మన్ మూర్తి, అప్పారావు తలిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం

# ఈస్ట్ సాంస్కృతిక కార్యక్రమాలు



విశాఖపట్నం : అరిలోవలో అంబేద్కర్ జంక్షన్ వద్ద రోటరీ క్లబ్ విశాఖపట్నం మరియు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సంయుక్తంగా ప్రమోట్ చేసిన రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం ఈస్ట్ ఆధ్వ ర్యంలో సాంస్కృతిక కార్య క్రమాలు జరిగాయి. "జాతీయ యువ జనోత్స వాల" సందర్భంగా ఈ సంవత్సరం థీం జాతి నిర్మాణానికి యువత శక్తి సామర్ధ్యాలను వినిగించు కోవాలి అనే అంశం పైన జోన్ కన్వీనర్ రంగమ్మ మాట్లాడారు. అనంతరం మతసామ రస్యం గురించిన స్కిట్ ప్రదర్శించారు. యువత శక్తి సామర్ధ్యాలను తెలియ జేసే కుర్రాళ్ళు, దేశభక్తి గీతాల తో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిం చారు. ఈ జోన్ పరధిలో వున్న ఎస్.ఎస్.ఎన్ నగర్, పైనేపిల్ కాలనీ, లీలా సుందరయ్య నగర్, ఆపరేషన్ కాలనీ, నెహ్రూ నగర్, ముస్తఫా కాలనీ, ఇందిరాగాంధీ నగర్, బి.ఎన్.ఆర్ నగర్ నుంచి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరాక్ట్క్లబ్ మెంబర్స్ భారతి, భావన, హేమలత, ఉషా, దేవుడమ్మ, అరుణ, సనా, చిట్టి రాణి మొదలైన వారు పాల్గొన్నారు.

# 87వవార్డులో ఇళ్ల పట్టాల పంపిణీ



గాజువాక: 87వవార్డు వడ్లపూడి ,అప్పికొండ శెట్టి బలిజ వీధి, గవర వీధి లో వైఎస్సార్సీపీ అభ్యర్థి ప్రగడ విజయలక్ష్మి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణి చేయటం జరిగింది. ప్రగడ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రము లో ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం దేశ చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ,ప్రగడ వేణు బాబు, మద్దపు దామోదర్, ఇల్లపు రాము, దుగ్గపు దానప్పలు, గాలి ఆనంద్,బోండా గోవింద్ రాజులు, ఆడారి శ్రీను, సీరం పాపారావు,గుట్ల శ్రీను బలిరెడ్డి నాగేశ్వరావు,గిరాడ అప్పన్న ,ఎస్. ఈశ్వరరావు, వడ్లపూడి ఈశ్వరరావు,కె. పరిపాలి, గుట్ల శ్రీను, కణితి శ్రీను,మార్పు గోవిందా,ఎస్. నరసింగరావు, కె. నాగేశ్వరరావు, జె.ఆది నారా యణ, ఎం. రాజు, సింహాచలం,ప్రగడ గోవింద్ రాజులు,కృష్ణ, రాజకుమార, కాండ్రేగుల కృష్ణ, ప్రగడ రాము, వెల్ఫేర్ సెక్రటరీ వార్డ్ వాలం టీర్స్, పుష్ప, వనజ, గోపి రామకృష్ణ నూకరాజు, అధిక సంఖ్య లో లభ్య దారులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 158వ జయంతి సందర్భంగా

# వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం: యువభారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలోస్వామి వివేకానంద 158వ జయంతి సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద సూక్తి- యువతకు స్ఫూర్తిఅనే అంశంపై వ్యాసరచన పోటీలు స్థానిక పండిట్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ లో నిర్వహించినట్లు యువభారత్ భీమిలి శాఖ కన్వీనర్ సంకురుభుక్త జోగారావు తెలిపారు. పండిట్ నెహ్రూ హైస్కూల్ లో చదువు తున్న 8,9,10 తరగతులు చదువు తున్న విద్యార్థినీ, విద్యార్థులకు. ఈ వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజేతలకు ఈనెల 12న స్థానిక ఎమ్డీఓ కార్యాలయంలో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

## ఎన్నికలు ఎప్పుడు అయినా....

# గెలుపు మాదే



అనకాపల్లి : స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు అయినా గెలుపు మాదే అని అనకాపల్లి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు అన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసు కున్నారని, 2019 ఎన్నికలలో ప్రజలు 151 స్థానాలు ఇచ్చారని, ప్రజలు మరలా స్థానిక సంస్థలు ఎన్నికల ద్వారా వైసీపీ అభ్యర్థులకు ఘన విజయాన్ని ఇస్తారని అన్నారు. ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా వైసీపీ విజయాన్ని ఆపలేరని తెలియజేసారు. స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓటమి భయంతోనే మీ నాయకుడు చంద్రబాబు నిమ్మగడ్డ రమేష్ తో లాబింగ్ చేసుకొని ఎన్నికలు ఆపించారన్న విషయం ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ గుర్తు తెచ్చుకోవాలన్నారు. మరొక మూడు నెలల్లో నిమ్మగడ్డ రమేష్ పదవీ విరమనైపోతే కొత్త ఎన్నికల కమీషనర్ తో లాబింగ్ లు కుదరవన్న భయంతోనే ఇప్పుడు సడెన్ గా ఎన్నికలు కావాలని మీరు ఆరాట పడుతున్న విషయం ప్రజలు గుర్తిస్తున్నారని బుద్ధ నాగ జగదీష్ తెలుసుకోవాలన్నారు. కరోనాని బూచి గా చూపించి ఎన్నికలు ఆపించిన మీ నాయకుడికి గాని, మీకు గాని కరోనా ఇప్పుడు కనిపించటం లేదా అంటూ ధ్వజమెత్తారు. మీరు ఎంత మసిపూసి మరేడుకాయ గా చూపించినా సీసీ. పుటేజుల ద్వారా చంద్రబాబు నాయుడుకి, నిమ్మగడ్డకు ఉన్న అనుబంధం ఎమ్మెల్సీబుద్ధ నాగ జగదీష్ కు తప్ప రాష్ట్ర ప్రజలందరికీ అర్థమవుతుందని అన్నారు.

## 'జగనన్న అమ్మ ఒడి పథకం'

# విద్యార్థులకు ఒక వరం



ములగాడ : జివియంసి శ్రీహరిపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో "జగనన్న అమ్మ ఒడి పథకం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పాఠశాలలో జరిగిన ఈ సమావేశం నకు హెడ్మాస్టర్ ఆర్.వి.వి.ఎస్.నాగభూషణం అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని విద్యార్థుల తల్లి దండ్రుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అమ్మఒడి, నాడు నేడు,జగనన్న గోరు ముద్దలు వివరించారు. ఉన్నత పాఠశాలలో 561 మంది విద్యార్థులకు అందుతుందని తెలిపారు. ప్రాథమిక పాఠశాల లో 198 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని లక్ష్మి తెలిపారు. స్థానిక నాయకులు గులిగిందల కృష్ణ ప్రజలకు అందరికీ అన్ని పథకాల అందించుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, మహిళా సంఘాల ప్రతనిధులు థాంక్ యూ సీ.ఎం సార్ అంటూ ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లి దండ్రులు స్థానిక నాయకులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# సచివాలయం ఉద్యోగులకు అండగా ఉంటాం

విశాఖపట్నం : గ్రామవార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా కమిటీ ఏపిఎన్జిఓ ఉద్యో గుల సంఘము ప్రెసిడెంట్ ఈశ్వర్రావు, జనరల్ సెక్ర టరీ దాడి రవికుమార్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర రావు, నారాయణరావు తదితరులను కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో...ఏపి ఎన్జి ఓ భవన్ లో ఉద్యోగుల పలు సమస్య లపై చర్చించారు. ఏపి ఎన్జిఓ అసోసి యేషన్ తో కలసి పనిచేయడం తమకు ఎంతో సంతోషకరమైన విషయం అని, ఉద్యోగుల సమస్యలను తమ దృష్టిలో ఉంచితే, సమస్య సాధన దిశలో కృషిచేస్తామని, గ్రామ వార్డు సచి వాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యత్వం కొరకు సంప్రదించాలని గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ గణేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి వి కిరణ్ కుమార్,జనరల్ సెక్రటరీ వెంకట్,కోఆర్డినేటర్ పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ శ్యామల రావు, నాగేశ్వరావు తదితరులు తెలిపారు.

## పేదలకు సహాయం చేయడానికి

# ఎప్పుడూ వెనుకాడను : కందుల నాగరాజు



విశాఖపట్నం : పేదలకు సహాయం చేయడానికి ఎప్పుడు వెనుకాడనని కే ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందులనాగరాజు తెలిపారు. అల్లిపురం ఏడుగుళ్లకు చెందిన దానమ్మ అనే నిరుపేద మహిళ మరణిం చడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు పరిధిలో తన సేవలు కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. దానమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయమందించి భరోసానిచ్చారు. కష్ట సమ యలో సహాయ మందించిన నాగరాజుకు దానమ్మ కుటుంబ సభ్యులు కృత్ఞతలు తెలిపారు.

# వేణుగోపాల్ గరిడి సేవా సంఘానికి పల్లా చేయూత

## సుమారు రూ.80000 విలువ చేసే ఆభరణాలు బహూకరణ



పరవాడ : పరవాడ మండలము పెదముషిడివాడ పంచాయితీ పరిదిలో గల వేణుగోపాల్ గరిడీ సేవాసంఘానికి గ్రామసర్పంచ్ అభ్యర్ధి పల్లా అప్పారావు( కబడ్డీ) తాడిపెద్దుకు కావల్సిన అభరణాలుసుమారు 80000రూపాయాలు వెచ్చించి సోమవారము సంఘానికి బహూకరించారు. అనంతరము వేణుగోపాల్ గరిడి సేవా సంఘం సభ్యులు మాట్లడుతూ పల్లా అప్పారావు సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవాసంఘంఅద్యక్షులు బంధం రమణ, ఒమ్మి అర్జున్, ఒమ్మి అప్పారావు, ఒమ్మి వెంకటరావు, పల్లావెంకటరావు, పల్లా నూకరాజు వేణుగోపాల్ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న

# ఇంటర్ నెట్ షాపుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - గిరిజన విద్యార్ధి సంఘం అధ్యక్షులు సుమన్



పాడేరు : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి మరియు ఆంధ్ర యూనివర్సిటీ ఆదేశాల మేరకు జనవరి 6 నుండి జనవరి 17 వరకు ప్రథమ డిగ్రీ ప్రవేశాల కొరకు సంబంధిత విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ కళాశాలలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రథమ సంవత్సరం విద్యార్థులు బి.ఎ బి.కామ్ బి.ఎస్.సి గ్రూపులకు దరఖాస్తుల కొరకు అప్లై చేసుకోవలసిందిగా విశ్వవిద్యాలయం వారు, షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. దీని అనంతరం విశాఖఏజెన్సీ 11 మండలాల్లో ఉన్న గిరిజన విద్యార్థులు ప్రథమ డిగ్రీ ఆన్లైన్ కొరకు ఇంటర్నెట్ షాప్ లో వద్దకు వెళుతున్నారు. 1,మొదటిగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసినందుకు వంద(100) రూపాయలు తీసుకోవాలి. కానీ చలన 300/- రూపాయలు తీసుకుంటున్నారు. 2,వెబ్ ఆప్షన్ చేయడం కొరకు మరల 100/- రూపాయలు తీసుకొంటున్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు వంద (100) రూపాయలు మాత్రమే తీసుకోవాలి? ఇది గవర్నమెంట్ చలన కానీ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూలు చేస్తున్నారు ఏమైనా అడిగినట్లు అయితే ఇంటర్ నెట్ సర్వర్ ప్రాబ్లం అంటూ కారణాలు చెప్తూ విద్యార్థుల యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని విద్యార్థుల దగ్గర తీసుకోవలసిన దానికంటే చలన కంటె ఎక్కువ అమౌంట్ తీసుకుంటున్నాట్లు విద్యార్థులు,గిరిజన విద్యార్థి సంఘం.నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈరోజు పాడేరు ఆర్ డి ఓమేడం గారికి జి. ఎస్.యుజిల్లా అధ్యక్షులు బుడిదే సుమన్, మరియు కె. ప్రభాకర్ రావు, ఆధ్వర్యంలో మెమోరాండం ఇస్తూ గిరిజన విద్యార్థులకు జరుగుతున్నటువంటి అన్యాయం పై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆర్డిఓ మేడంకి ఫిర్యాదు చేయడం జరిగింది. స్వయంగా మేము కొన్ని ఇంటర్నెట్ షాప్ లో దగ్గర పోయి అడిగినప్పుడు కూడా అక్కడ యాజమాన్యాలు 300/- రూపాయలు చలన తీసుకున్నట్లు వాపోయారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న ఇంటర్ నెట్ షాపుల యజమానులపై పర్యవేక్షించి తమరు చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా" గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు బుడిదే సుమన్ డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జిఎస్యు నాయకులు వంతల అనిల్ కుమార్, బొండ బాల రాజు, బొండా సోమేశ్ కుమార్, రవి కిరశాని, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కరించండి

శ్రీకాకుళం : : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ను ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్రకార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ కోరారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జేసీని ఏపీడబ్ల్యుజేఎఫ్ నేతలు కలిశారు. జర్నలిస్టులందరికీ అక్రడిటేషన్లు, బస్పాస్లు మంజూరు చేయాలని చిన్న, మధ్య తరహా పత్రికలు జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలని కోరారు.

సమాచార పౌర సంబంధాల శాఖ పరిశీలనకు వచ్చిన పత్రికలకు ఎంప్యానెల్మెంట్ ఇవ్వాలన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మహిళపై వివక్షకు విద్యయే విరుగుడు

రాజకీయ ఆర్థికరంగంలో కాకలు తీరిన పీవీ నరసింహారావుకు సామాజిక పరివర్తనపై కూడా స్పష్టమైన అవగాహన ఉన్నదనడానికి ఆయన అధికార యంత్రాంగంలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా చెప్పవచ్చు. మహిళా సమానత్వం సాధించడానికి విద్యాబోధన కీలకమైనదిగా ఆయన భావించారు. 'మహిళల కోసం సంస్కరణలు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో 1991 ఆగస్టు 21వ తేదీన జరిగిన సదస్సులో ఇచ్చిన ప్రారంభోపన్యాసంలో- విద్యారంగంలో వివక్షను రూపుమాపితే, మిగతా సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని ఆయన వివరించారు. మహిళల ప్రయోజనాల పరిరక్షణకు తగిన శాసనం కూడా చేయాలని ఆయన అన్నారు. చట్టం కూడా తోడైతే, విద్యావంతులైన మహిళలు తమ హక్కుల కోసం తామే పోరాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే సమాజంలో పరివర్తన రావాలని కూడా ఆయన బోధించారు.

నేను కొంతకాలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నాను. అనేక అంశాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధి శాఖను నిర్మించవలసి వచ్చింది. ఇది ఆయా శాఖల కార్యదర్శులను ఒకచోట చేర్చడం కాదు, మానవ వనరులకు సంబంధించిన అనేక అంశాలను ఒక సమ్యగ్దృష్టితో చూడటం. ఒక టీచర్ ఒక విద్యార్థిని పాఠశాలకు తీసుకుపోవాలని భావిస్తుంది. ఆ విద్యార్థి అనారోగ్యం తో ఉన్నాడు కనుక, తల్లి పంపనంటుంది. 'అనారోగ్యం వైద్యశాఖకు సంబంధించినది, నాది విద్యా శాఖ. అందువల్ల విద్యార్థిని తీసుకుపోతాన'ని టీచర్ అంటుంది. టీచర్‌కు ఆరోగ్యంతో సంబంధం లేదు. కానీ, తల్లి తమ బిడ్డ ఆరోగ్యాన్ని, చదువును అన్నింటినీ పట్టించుకుంటుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఒక తల్లి మాదిరిగా అన్ని అంశాలను పట్టించుకోవాలనేది రాజీవ్ జీ ఆలోచన.

కుమారుడు కావొచ్చు, కుమార్తె కావొచ్చు, ఒక శిశువుకు సంబంధించిన అన్ని అంశాలను పట్టించుకోవాల్సిందే. కుమారుడైతే బడికి పంపడం, కుమార్తెను బడికి వద్దనడం సరికాదు. అందువల్లనే బాలికా విద్యకు సంబంధించి ప్రత్యేక కృషి జరుపాలని నూతన విద్యా విధానం సూచిస్తుంది. మొదట విద్యారంగంలో వివక్ష తొలగాలి. విద్యారంగంలో వివక్షను నిర్మూలించినట్లయితే ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రూపుమాసిపోతాయని నాకు అనిపిస్తున్నది. అన్ని సమస్యలు మటుమాయమైపోతాయని నేననడం లేదు. కొన్ని నిబిడీకృతమైన సమస్యలుంటాయి. కానీ, మానవులతో సాధ్యమైనన్ని సమస్యలు పరిష్కరించవచ్చు. కొందరు తల్లిదండ్రులు కొడుకును బడికి పంపుతారు తప్ప, కుమార్తెను పంపరు. ఈ భావజాలం ప్రజల మనసులో నాటుకుపోయి ఉన్నది. మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నవారు తల్లిదండ్రుల్లో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నించాలి.

మహిళలు విద్యావంతులైతే, వారి రక్షణకు చట్టం కూడా చేసినట్లయితే, ఇక వారి హక్కుల కోసం వారే పోరాడుతారు. వారి హక్కుల కోసం వారు కాకుండా, మరెవ్వరు పోరాడుతారు? వారు పోరాడకుండా ఉండటం మంచిది కాదు. ఈ పోరాటం ఎంతోకాలం సాగదు. కొంతకాలానికి మగవారు కూడా దిగి వస్తారు. విద్యావంతులైన మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకుంటారు. ఇప్పటికీ సమాజంలో అనేక మూఢ నమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయి. సతీసహగమనం వంటి దురాచారాలు పాత కాలానికి సంబంధించినవి ఇంకా ఉన్నాయి. మహిళలు అయిష్టంగానే వీటికి బలవుతున్నారు. ఈ దురాచారం అమలులో ఉన్న ప్రాంతం గురించి నేను వివరాలు సేకరించాను. ఈ హీనమైన దురాచారాన్ని వారు గౌరవనీయమైనదిగా భావిస్తున్నారు. ఈ దురవగాహన ఉన్నంతకాలం స్త్రీల పట్ల ఈ దురాచారం కొనసాగుతూనే ఉంటుంది. దేవదాసీ విధానం మరో దురాచారం. దేవుడు కను క మాట్లాడగలిగితే మనం చేస్తున్న పనులకు తీవ్ర నిరసన వ్యక్తం చేసేవాడు. మనలాగా మరే సమాజం ఇంతగా దేవుడిని వాడుకొని ఉండదు. దేవుడిని అత్యంత దోపిడి చేస్తున్న వాడు మానవుడే.

రాజకీయాల్లో ఏమీ జరుగుతున్నదనేది చూస్తూనే ఉన్నాం. మూఢనమ్మకాలు మనుషుల్లో గాఢంగా నాటుకుపోయి ఉన్నాయి. మనిషికి మతం అనేది అవసరమే కానీ, మతం పేర అనేక నమ్మకాలు ఎంతో నష్టం చేస్తున్నాయి.

## 18 వ వార్డు సంక్రాంతి సంబరాలలో ప్రజలంతా హాజరు కావాలి



మద్దిలపాలెం : 18వ వార్డులో ప్రజలందరికీ,కార్యకర్తలకు, నాయకులకు, పాత ఏడవ వార్డు 8 వ వార్డు అధ్యక్షులు అయిన రమణ మూర్తి కి, వాసుపల్లి ఎల్లాజీ కి, సీ ఓ రత్నం కి, వెల్ఫేర్ ఆఫీసర్స్ కి సెక్రటరీ లకు, అడ్మిన్స్, ఆర్. పి.లుకు, సచివాలయం వాలంటీర్స్ కి, పొదుపు సంఘ సభ్యులకు, మరియు ఇళ్ల పట్టాలు తీసుకున్న లబ్ధిదారులకు అందరికీ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలతో భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మీ ఆత్మీయ అభ్యర్థి ధనలక్ష్మి శంకర్. ముఖ్యంగా సంక్రాంతి పండుగ సందర్భంగా మన 18వ వార్డులో సంక్రాంతి సంబరాలు జరుగుతున్న శుభ తరుణంలో మహిళలకు ముగ్గుల పోటీలు అవుతున్నందుకు సంతోషిస్తున్నాను. ఈ పోటీలు రేపు అనగా బుధవారం (12- 1-2021) తేదీన మన మూలపాలెం గొల్ల వీధి ఆర్చ్ దగ్గర జరుగుతుంది. అలాగనే భోగి పండుగ కూడా జరుగును. ఈ పోటీలకు అర్హత పోటీతత్వం ఉండడమే, మన 18వ వార్డులో ఉన్న ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరు అవ్వ వలసి ఉంది. తప్పక హాజరు అవుతారని ఆశిస్తూ ఉన్నాను. మన 18వ వార్డులో ఉన్న ప్రతి ఒక్క ముఖ్యంగా ఆర్ పి లు మన పొదుపు సంఘం మహిళలు పాల్గొనే విధంగా చెయ్యగలరని కోరుతున్నాను. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త విజయనిర్మల వెంకట్రావు , మత్స్యశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ పేర్ల విజయ్ చంద్ర వస్తున్న సందర్భంలో జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ హాజరు అవుతారని కోరుతున్నాను. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఉంటుంది. అలాగనే ఒకటి రెండు మూడు ప్రత్యేక ప్రైజులు ఉంటాయి. ముగ్గుల పోటీల అనంతరం ఈ కార్యక్రమంలో ప్రైజులు పంపిణీ జరుగును. కనుక ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ వచ్చి విజయవంతం చేస్తారని మరొకసారి అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ ఆత్మీయ అభ్యర్థి ధనలక్ష్మి శంకర్ 18 వ వార్డు తూర్పు నియోజకవర్గం.

## ఉత్తర నియోజకవర్గ వై కా పా కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు ముగ్గులు పోటీలు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి, ముగ్గులు పోటీలు నిర్వహించి, గుబ్బమ్మలతో అలంకరించారు. ఈ ముగ్గులు పోటీల్లో విజేతలకు కె కె రాజు చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల మాజీ కార్పొరేటర్‌లు, కార్పొరేటర్ అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు, మహిళలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అనాధలకు అండగా వుందాం

### - వివేకానంద సంస్థ సభ్యులకు పట్టుచీరలు పంపిణీ - ఘనంగా సంక్రాంతి వేడుకలు



విశాఖపట్నం : అనాధలకు , వృద్ధులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన వుందని ఇందుకోసం ఎవరిస్థాయిలో వారు సహాయం అందించాలని జాతీయజర్నలిస్టుల సంఘం కార్యదర్శి , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. సోమవారం ఇక్కడ పాత పోస్టాపీసు వద్ద వివేకానంద వృద్ధుల , అనాధ ఆశ్రమంలో సేవలందిస్తున్న పలువురు సంస్థ సభ్యులకు సంక్రాంతి పండుగ నేపధ్యంలో గంట్ల శ్రీనుబాబు వారికి పట్టుచీరలు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ వివేకానంద ఆశ్రమానికి అన్నదానం కోసం ప్రతి ఏటా సుమారు లక్ష రూపాయిలు తన వంతు విరాళంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. దశలవారీగా అనేక సహాయ కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. అంతేకాకుండా రెండు మంచాలను కూడా వృద్దులకు అందచేయడం జరిగిందన్నారు. ఎంతో మంది వృద్దులు అనాధలను వారి తల్లిదండ్రులు మాదిరిగానే ఆదరించి వారికి సేవ సంస్థ సభ్యుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అద్యక్షులు సూరాడ అప్పారావు తదితరుల పాల్గోన్నారు.

## సమకవి సమయం

### ఉద్యమం

జంక్షన్‌లో పెట్టాము ఫంక్షన్
అందరికీ ఒక్కటే టెన్షన్
అందుకే వున్నాము అటెన్షన్‌లో
సక్సెస్ అయితే గొప్ప శాటిస్ఫాక్షన్
అవ్వాలి మా ఉద్యమం ఒక సెన్సేషన్
దేశంలో తగ్గాలి కరప్షన్
వుండకూడదు పేదా గొప్పా అనే సెపరేషన్
అందరికీ సమానమైన అవకాశాలు
వుంటేనే సమ సమాజ నిర్మాణం సాధ్యం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

| మాసం :మార్గశిర ; తిథి: దశమి రా.9.59; విశాఖ ఉ.11.03; వ.మ.3.32ల 5.20వ | మంగళవారం 12-01-2021 |
|---|---|

a **మేషం** : చిట్స్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ఉద్యోగరీత్యా ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. రేపటి గురించి ఆలోచనలు సాగిస్తారు. సమయానికి సహకరించని మిత్రుల వైఖరి నిరుత్సాహ పరుస్తుంది. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు, ఇతత్రతా చికాకులు అధికంగా ఉంటాయి.

b **వృషభం** : దైవ కార్యాలకు పెద్ద ఎత్తున విరాళాలు ఇవ్వటం వల్ల మంచి గుర్తించి లభిస్తుంది. కొత్తవ్యక్తులను దూరంగా ఉంచటం క్షేమదాయకం. హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. గృహోపకరణాలు అమర్చుకుంటారు. రావలసిన ధనం వసూలు కాకపోవటంతో ఒకింత నిరుత్సాహం తప్పదు.

c **మిథునం** : ఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్, కంప్యూటర్ రంగాల వారికి ఆశాజనకం. దీర్ఘ కాలికంగా వాయిదా పడుతూ వస్తున్న పనులు పూర్తవుతాయి. . ప్రేమికుల తొందర పాటుతనం అనర్థాలకు దారితీస్తుంది. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. స్థిరాస్తి క్రయ విక్రాయాల్లో ప్రముఖుల సలహా పాటించంటం మంచిది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు.

d **కర్కాటకం** : బ్యాంకింగ్ పనులు మందకొడిగా సాగుతాయి. ప్లీడర్లకు తమ క్లయింట్‌లు తీరు ఇబ్బందులకు గురిచేస్తుంది, కుటుంబంలో చిన్నచిన్న కలహాలు తలెత్తే ఆస్కారం ఉంది దూర ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి.

e **సింహం** : ఏదైనా స్థిరాస్తి కొనగోలు చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. కళ, క్రీడా రంగాల వారికి మంచి గుర్తింపు లభిస్తుంది. స్త్రీలకు నడుము, నరాలకు ఎముకలకు సంబంధించిన చికాకులు ఎదురవుతాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఎ.సి. కూలర్, ఇన్‌వైటర్ల వ్యాపారులకు లాభదాయకం.

f **కన్య** :బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. ఖర్చులు ముందుగా ఊహించినవి కావడంతో ఇబ్బందులు తలెత్తవు. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. గృహంలో మార్పులకు, చేర్పులకు వాయిదా పడతాయి. ప్రియతములలో మార్పు మీకు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

g **తుల** : స్థిరాస్తి, క్రయ విక్రయ విషయంలో మంచి లాభం ఉంటుంది. పాత మిత్రుల కలయికతో గత విషయాలు జ్ఞప్తికి రాగలవు. కొన్ని వ్యవహారాలు అనుకూలించినా మరికొన్ని ఆందోళన కలిగిస్తాయి. ఆర్థిక ఒడిదుడుకులు తలెత్తిన మిత్రుల సహకారం వల్ల సమసిపోగలవు. ఐరన్, సిమెంట్, కలప, వ్యాపారస్థులకు అనుకూలంగా ఉంటుంది.

h **వృశ్చికం** : ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెద్దల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ఇంటా, బయట కొన్ని కొత్త సమస్యలను ఎదుర్కొన్నా నెమ్మదిగా సమసిపోతాయి. విలాస జీవితాన్ని గడుపుతారు. అనుకున్నది సాధించే వరకు అవిశ్రాంతంగా శ్రమిస్తారు. స్త్రీలకు నాణ్యత ధరల పట్ల ఏకాగ్రత చాలా అవసరం.

i **ధనుస్సు** : స్త్రీలు ఆహార విషయంలో వేళ తప్పి భుజించుట వలన ఆరోగ్యంలో సమస్యలు తలెత్తుతాయి. రాజకీయనాయకులకు సంఘంలో గౌరవ, మర్యాదలు అధికమవుతాయి. ఎంత సంపాధించినా ధనం నిలబెట్టలేకపోతారు. మీ ప్రత్యర్థుల విషయంలో అప్రమత్తంగా మెలగండి. సహోద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు.

j **మకరం** : రాజకీయ నాయకులకు విజయం వరిస్తుంది. ఆఫీసులో తొందరపాటు నిర్ణయాలతో కాక, మీ సీనియర్ల సలహాలను తీసుకొని ముందుకు సాగండి. కొత్తగా ప్రారంభించిన వ్యాపారాల్లో దినదినాభివృద్ధి చెందుతారు. అదనపు ఖర్చులవల్ల ఒకింత ఒడిదుడుకులు తప్పవు.

k **కుంభం** : ఉద్యోగ, వ్యాపారులకు అధికారుల నుండి ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. క్రీడలపట్ల ఆసక్తి కనపరుస్తారు. అవసరములకు ఇతరుల సహాయం కలుగును. పుణ్యకార్యములు చేయుదురు. తీర్థయాత్రలు. దేవాలయ సందర్శనం కలుగును.

L **మీనం** : మీ సిఫార్సుతో ఒకరికి సదవకాశం లభిస్తుంది. దూర ప్రయాణాలలో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రణాళికాబద్ధంగా శ్రమించి మీ పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు.

## అమ్మ ఒడి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్(అవంతి),విశాఖ పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఎం.వి.వి.సత్యనారాయణ, చోడవరం శాసనసభ్యులు కరణంధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విశాఖ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ మీ బిడ్డల భవిష్యత్తు మీద జగనన్న విద్య రూపంలో ఖర్చు పెడుతున్న ప్రతి ఒక్క రూపాయి సద్వినియోగం అవ్వాలంటే మీపిల్లలు తప్పనిసరిగా బాగాచదువుకునేటట్టు చేయవలసిన బాధ్యత మీరే వహించాలన్నారు. ,ఇలాంటి సంక్షేమ పథకాలు ఏరాష్ట్రంలో లేవని, విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చునని, పేదవిద్యార్థులను ఉన్నత చదువులు చదివించాలనే ఉద్దేశంతో అమ్మఒడి పథకం రూపొందించారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియపరిచారు. అమ్మఒడి పథకం ద్వారా దాదాపు 44 లక్షలపైగా తల్లులకులబ్ధి చేకూరుస్తున్న జగనన్న అమ్మఒడి కింద ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు అందజేస్తున్నారని, ప్రతి పేద తల్లి కూడా తమపిల్లలని బడికి పంపించే దిశగా ప్రతి ఒక్క తల్లికి సోదరుడిలా నేనువున్నాను అని చెప్పి భరోసా ఇచ్చిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని,ఆర్థిక స్థోమతలేక పిల్లల చదువులకు నానా అవస్థలు పడుతున్నా మహిళలకోసం అమ్మఒడి పథకంఅని,నాడు ఆమహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ తో ప్రతి పెడవాడికి పెద్దచదువులు చెప్పించాలని, అమ్మఒడి విద్యా వ్యవస్థలో సంపూర్ణమైన మార్పుకు శ్రీకారం చుట్టారని వివరించారు. ముత్తంశెట్టి శ్రీనివాస్(అవంతి) మాట్లాడుతూ పేదరికం చదువుకుఅడ్డంకాకూడదని దేశంమొత్తానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన పథకం అమ్మఒడి.అని బాల కార్మిక సమస్య కు నిరక్షరాస్యతకు మూలాలు కేవలం పేదరికం కాబట్టే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమ్మఒడి

పథకాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

తల్లికి చెబుతున్నా...మీ పిల్లలను బడికి పంపాలని, వారిని బడికి పంపినందుకు




గానుప్రతీ తల్లి అకౌంట్లో రూ15వేలు వేస్తానని పాదయాత్రలో మాటిచ్చారు, నేడు ఆ మాటప్రకారం అమ్మఒడి ప్రారంభించి ఆమాటను నిజం చేశారని స్పష్టం చేశారు. తమ పిల్లలను కూలికి పంపకుండా బడికి పంపితే అమ్మఒడి కార్యక్రమం ద్వారా ఆతల్లుల అకౌంట్లో ప్రతి సంవత్సరం రూ.15 వేలు జమ చేసి రాష్ట్ర అక్షరాస్యతా శాతం పెంచిన జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పోటీ ప్రపంచంలో పేదవాడు తనకాళ్ళ మీద తానునిలబడాలంటే వాళ్లకు మనం ఇవ్వగలిగినఆస్తి చదువు మాత్రమేనని, అమ్మఒడి పథకం ప్రవేశ పెట్టిన జగనన్న ప్రభుత్వం అమ్మఒడిపథకం కింద విద్యార్థుల తల్లులకు రూ.15వేలు ఆర్థిక సాయం ఏటా అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

పిల్లలభవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అమలుచేస్తున్న అమ్మఒడి పథకంద్వారా తల్లిదండ్రులకు చదువుల భారం తగ్గిందన్నారు. పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయని చెప్పారు. ప్రతీ విద్యార్థి పెద్ద చదువులు చదివితేనే రాష్టం,దేశం బాగుపడుతుంది అని




నమ్మిన వ్యక్తి జగనన్న విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న దేశంలోనే మొట్టమొదటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనిఅన్నారు.

ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ బి.లింగేశ్వరరెడ్డి,ఎం.ఆర్.వో ఆర్.నరసింహమూర్తి,జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, డిప్యూటీ డి.ఇ.ఓ అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజబాబు,ఏ.జయప్రద, పాఠశాల చైర్మన్ శ్రీనివాస రావు,పిల్లాసూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం. 77 రద్దు చేయాలి

### అరకు పార్లమెంట్ (టిఎన్ఎస్ఎఫ్) అధ్యక్షుడు సత్యనారాయణ డిమాండ్



పాడేరు : ఏజెన్సీ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ చదువుతున్న విద్యార్థులకు యధావిధిగా కొనసాగించాలని మరియు అరకు వేలి జి.టి డబ్ల్యు. ఎ స్కూల్లో చదువుతున్న విద్యార్థిగా బాయి త్రిష. సన్ ఆఫ్ బుద్ధి బాబు పది రోజుల క్రితం చనిపోవడం జరిగింది ఎలా చనిపోయిందో ఎవరికి తెలియపరచలేదు ఏమైనా జరిగి ఉండవచ్చునని తల్లిదండ్రులు విచారణ వ్యక్తం చేశారు. దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్. డిగ్రీ .పీజీ. విద్యార్థులకు కాలర్ షిప్ ఈ మధ్యకాలంలో ఆపేయడం జరిగినది. అందరికీ యధావిధిగా కాలర్ షిప్ కొనసాగించాలని లేదంటే వై ఎస్ ఆర్ సి పి పార్టీ నాయకులకు ఒకటే చెబుతున్నాం విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయి అలాంటిది.

ఈ ప్రభుత్వం పునరాలోచన చేసుకొని విద్యార్థులకు స్కాలర్షిప్ కొనసాగిం చాలని సత్యనారాయణ. డిమాండ్ చేశారు మరియు ఈ సమస్యలపై ఐటిడిఎ ఎ.వో గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో (టీఎన్ఎస్ఎఫ్) సెక్రటరీ. పూజ రాణి. స్టూడెంట్స్. తిరుపతి ప్రవీణ్ రాంబాబు. నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

# జివియంసి 3వవార్డులో ఇళ్ళ పట్టాలు పంపిణీ



భీమునిపట్నం : జీవీఎంసీ 3వార్డ్ లో ఇళ్ళ పట్టా లు పంపిణీ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ అభ్యర్థి మైల్లపల్లి భారతి మాట్లాడుతూ నాడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం తోనే దేశ అభివృద్ధి దేశ అత్యున్నత అవుతుందని కలలు కన్నారు దానిలో భాగంగా పేదరికం పోవాలంటే కూడు గుడ్డ గూడు ఈ మూడు అవసరం ఇప్పుడుభారతదేశ చరిత్రలోనే కనీ వినీ ఎరగని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేడు గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం భాగంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు రాష్ట్రంలోనే 30 లక్షల 75 వేల ఇళ్లను అక్క చెల్లెమ్మలకు పేరిట ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వటం అనేది ఇది ఒక అద్భుతమైన విషయం. అంతే కాదు టీడీపీ పార్ట్ నాయకులు చెప్తున్నపో న మాటలను పటించుకోవాదు వాళ్ళ చేపినవి మోసపూరితపు మాటలు మీకు పథ కాలు నేరుగా రావడం వారు తట్టుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వై..సి. పి నాయకులు మైల్లపల్లి షణ్ముఖరావు, బోనీ. సంజీవరావు,ఎర్ని%శి%టి. అచ్చిబాబు, అప్పికొండ అప్పలనాయుడు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, మైల్లపల్లి.లక్ష్మణ్ రావు, కె రమణ బాబు, బోనీ.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ డైరీ సేవలు అభినందనీయం

### పరవాడ తాజా మాజీ సర్పంచ్ చుక్కా



పరవాడ : పరవాడ గ్రామంలో ఇటీవల ఆరోగ్యం బాగోలేక మరణించినటువంటి పాల ఉత్పత్తి దారులసంఘం పాడి రైతు అయ్యిన పైలా నరసింహారావు కుటుంబానికి విశాఖ డైరి వారి "జన శ్రీ పథకం" కింద "లక్ష రూపాయల" చెక్కును పరవాడ మాజీ సర్పంచ్, వైస్సార్సీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు చేతులు మీదగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా చుక్క రాము నాయుడు మాట్లాడుతూ ఈ "జన శ్రీ పథకం" అనేది పాడి రైతుల కుంటాబాలకు ఎంతో మోనోధైర్యాన్ని ఇస్తూ వాళ్ళ కుటుంబ సభ్యులు మరణించిన తరువాత కూడా వారికి ఆర్థికంగా తోడ్పాటునిస్తూ పాడి రైతుల కుటుం బాలను ఆదుకుంటుందని అన్నారు. అలాగే ఇటువంటి పథకాలు అమలు చేస్తున్నటువంటి విశాఖ డైరీ వారిని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు పయిల మురళి, మాజీ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ పోతల అప్పల నాయుడు, స్థానిక టిడిపి నాయ కులు పయిల రామచంద్ర రావు, పరవాడ సర్కిల్ విశాఖ డైరీ అసిస్టెంట్ మేనేజర్ జి శ్రీరామ్ మూర్తి, డైరీ సూపర్వైజర్ ఎస్ కృష్ణ, డైరీ డైరెక్టర్ చుక్క తాతబాబు, డైరీ సిబ్బంది పయిల.లక్ష్మణరావు, బొడ్డు మనీ పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు

# నిత్యావసర వస్తువులు పంపిణీ

భీమునిపట్నం : స్థానిక చిన్న బజార్ లో ఉన్న ఇమ్మా నుఎల్ చారిటబుల్ సొసైటి యాజమాన్యం వారు తోటవీది, మేదరవీది, అప్పికొండవీది, కుమ్మరిపాలెం, లో గల పేద పిల్లలకు సోమవారం జరిగిన కార్యక్రమంలో బియ్యం, నూనె, కూరగాయలు, బ్రేడ్, పాలు, మాస్క్, సానిటైజర్స్, గుడ్లు పంపిణీ చేశారు. భీమిలి లో గల సొసైటి ఇక్కడ ఉన్న 150 మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను 20 సంవత్సరాలుగా అందిస్తుమన్నారు.

సొసైటి అధ్యక్షుడు పి.జార్జ్ సూర్య కుమార్ మాట్లాడుతూ....

తమ సొసైటీ వారు పేద పిల్లలకు చక్కటి విద్యను అందించడంతోపాటు వారికి కరోనా కష్ట కాలంలో తరచుగా నిత్యవసర సరుకు లను అందిస్తున్నామని తెలిపారు.

# విద్యార్థులకు శారీరక వ్యాయామం చాలా అవసరం

### సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్




భీమునిపట్నం : విద్యార్థినీ విద్యార్థులకు శారీరక వ్యాయామం చాలా అవసరమని, కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే ఆత్మ విశ్వాసం పెరగడంతో పాటు ఆపద సమయంలో తమని తాము కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందని భీమునిపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ అన్నారు. షాడో షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే - డో అసోసియేషన్ ప్రారంభోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులకు ఆటలు ఆడే అవకాశం ఉండడం లేదని, చాలా విద్యా సంస్థల్లో కనీసం ఆట స్థలం కూడా ఉండడం లేదని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు కరాటే లాంటి విద్యలు నేర్పించడం వలన వారి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం కూడా కలుగుతుందని అన్నారు. షాడో షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే - డో అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. వి. వర్మ రాజు మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తామని చెప్పారు. ప్రతీ సంవత్సరం నియోజకవర్గ స్థాయి లో టోర్నమెంట్ నిర్వహిస్తామని అన్నారు. షాడో షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే - డో అసోసియేషన్ ఫౌండర్ మరియు కోచ్ ఎం.వి.రమణ యాదవ్ మాట్లాడుతూ ఎన్నాళ్లనుంచో భీమునిపట్నం లో కరాటే అసోసియేషన్ ప్రారంభించాలని ప్రయత్నించానని, ఈ నాటికి అందరి సహకారంతో అది సాకారం అయిందని చెప్పారు. ఇక ముందు కూడా అందరూ ఇలాగే సహకరిస్తే మరింత మందిని కరాటే విద్యలో నిష్ణాతులను చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.వీర్రాజు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీరావు (రంగ), కమిటీ సభ్యులు మైలపల్లి షణ్ముఖరావు, కె.చంద్రశేఖర్ ఎం.సూర్య శ్రీనివాస్, ఎం.ఆదిత్య, పి.భరద్వాజ్, భీమిలి ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికలలో

# బలోపేతానికి సిద్ధంగా ఉండండి

**- చోడవరం సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కెవిఎస్ఎస్.రాజు**



సమావేశంలో మాట్లాడుతున్న చోడవరం మాజీ ఎమ్మెల్యే కెవిఎస్ ఎం.ఎస్.రాజు

చోడవరం : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించేందుకు బలోపేతం అయ్యేలా సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కె ఎస్.ఎం.ఎస్ రాజు అన్నారు. పట్టణంలోని సీతారామ కళ్యాణ మండపం లో టిడిపి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని అమ్మోరు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి శ్రేణులు దానికి సిద్ధంగా ఉండాలని, పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో విజయం సాధించి గ్రామస్థాయిలో మరింత బలపడేందుకు సిద్ధమవ్వాలి అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ పటిష్టం కి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ గూనురు మల్లు నాయుడు, పెదబాబు, చోడవరం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ జెడ్ పి టి సి సభ్యులు గని శెట్టి మత్స్య రాజు, మాజీ సర్పంచులు ఏడువాక లక్ష్మణ్ కుమార్ దొడ్డి కిషోర్, వేగి శ్రీనివాసరావు, శరగడం శ్రీనివాస రావు, డీకే శ్రీను, పల్లా అర్జున్, జెట్టి మాణిక్యం మాజీ వైస్ ఎంపీపీ భూతనాథ్ నాని కుమార్, దాసరి అప్పల నాయుడు, వేగి ముత్యాల నాయుడు, చోడవరం, రావి కమతం బుచ్చయ్యపేట, రోలు గుంట, మండ లాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన నాలుగు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు.

# జర్నలిస్టుల సమస్యలపై ఏపీడబ్ల్యూజేఎఫ్ ధర్నా



విశాఖపట్నం : వృత్తిపరంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్లు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాక జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తి పరంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని . కరోనా నేపథ్యంలో ఆరోగ్య, ఆర్థిక సమస్యలతోస తమతమవుతున్నారన్నారు. అర్హులైన జర్నలిస్తులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఏపీడబ్ల్యూ జేఎఫ్ విశాఖపట్నం మహా నగర శాఖ అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ ఏళ్ళు గడుస్తున్నా , ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టుల స్థితిగతులు మారడంలేదని, నాలుగోస్తంభంగా పిలుస్తున్నారు. తప్ప నిలవడానికి నీడకూడా లేకుండా ఉందన్నారు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక డేషన్ కార్డులు మంజూరు చేయాలని, బస్సు పాసులు వెంటనే ఇవ్వాలని,. అక్రిడిటేషన్ కమిటీల్లోకి జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులను తీసుకోవాలని, కరోనా వ్యాధికి గురైన జర్నలిస్టులకు రూ.25,000 ఆర్థిక సహాయం అందించాలని ..అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కే టాయించాలని,. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలన్నీ జర్నలిస్టులకు వర్తింపజేయాలని, గ్రామీణ విలేకరులకు రైల్వే పాసులు జారీచేయాలని,చిన్న , మధ్య , ఇతరత్రా పత్రికలు , లోకల్ చా నెల్ను ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరుతూ జేసీ కి వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఫెడరేషన్ నగర శాఖ అధ్యక్షులు పి. నారాయణ్,ఏపీ బీజేఏ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, కోశాధికారి బి. సీతారామమూర్తి, ఇతర నేతలు ఏ. సాంబశివరావు, కె. మురళీకృష్ణ, జి. కాంతారావు, మధు,ఎం.కె. సునీల్, వై. రామకృష్ణ, ఎన్. రామకృష్ణ, బొప్పన రమేష్ కుమార్, ఇజ్రాయెల్, పంగ కామన్న, గోడబ రాంబాబు ఎం. ఏ. ఎన్ పాత్రుడు, నగేష్ బాబు, ఎం. ఎస్. ఆర్. ప్రసాద్,పి. రవిశంకర్, పాలూరి సూరిబాబు, ఎం. కె. ఎం. మోహన్, చింతా ప్రభాకర్, ఎం. వీ. రాజశేఖర్,ఆర్. వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీఆర్ డ్రగ్స్ లో గుండెపోటుతో ఒకరు మృతి



ఎం.గణేష్

పరవాడ : పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఉన్న ఎస్. వి.ఆర్ డ్రగ్స్ ఫార్మా కంపెనీలో తెల్లవారుజామున 4:30 గంటల ప్రాంతంలో కార్మికుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళ్ళగా కొత్తవలస మండలం రామలింగాపురం గ్రామానికి చెందిన ఎం.గణేష్ (32 సంవత్సరాలు) ఇతను కు భార్య నాగమణి, ఐదు సంవత్సరాల కుమారుడు నవదీప్ ఉన్నారు. ఈయన ఎస్. వి. ఆర్. డ్రగ్స్ కంపెనీలో ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ ఫిట్టర్ గా పని చేస్తున్నాడు.రోజు మాదిరిగా ఆదివారం రాత్రి వీధుల్లోకి వెళ్లగా, విధులు నిర్వర్తిస్తుండగా రాత్రి సమయంలో గుండె నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో యాజమాన్యం హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స చేయగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. ఈ సమాచారం తెలుసుకున్న పరవాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన గల కారణాల పై ఆరా తీస్తున్నారు. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు.

## శిష్టకరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో

# అల్లిపురం కమ్యూనిటీ హాల్లో క్యాలెండరు ఆవిష్కరణ



విశాఖపట్నం : శిష్టకరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లిపురం కమ్యూనిటీ హాల్లో క్యాలెండరు ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ కార్టూనిస్టు సినీ డిజైనర్ పి. నరేష్ పట్నాయక్ ను ఘనంగా సత్కరించారు. సంఘ అధ్యక్షులు ఎస్. ఎన్. కే.మహంతి మాట్లాడుతూ సామాజికంగా, ఆర్దికంగా రాజకీయంగా వెనుకబడిన శిష్టకరణాలను ఓ.బి.సిల్లో చేర్చాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర శిష్టకరణ సంఘము అధ్యక్షులు ఎన్. గజపతిరావు మాట్లాడుతూ శిష్టకరణాలు సమిష్టిగా ఓ.బి.సి సాధించుకోవాలన్నారు.

రాష్ట్ర సంఘ సలహాదారులు కె. నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘ కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గోవా లన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా సంఘము ప్రధాన కార్యదర్శి మంత్రి నరసింహ మూర్తి, రాష్ట్ర సంఘము కోశాధికారి బి.వి. ఎన్ పాత్రో, జిల్లా సంఘము కోశాధికారి డి. హరనాథ్, డి. శ్రీనివాస రావు, కె. దివాకర్, ఎం. భాస్కరరావు, జె. గోపీ నాథ రావు పట్నాయక్, కరణం కృష్ణ, మరియు 25 సంఘుల ప్రతినిధులు అత్యధికముగా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్నినిర్వహించిన

## జివిఎంసి అదనపు కమిషనర్ ఆషాజ్యోతి



విశాఖపట్నం : జివియంసి ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును అదనపు కమిషనర్ ఆషాజ్యోతి టోల్ ఫ్రీ నం.1800- 4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు.

స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు/జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో మొదటవ జోనుకు 05, రెండవ జోనుకు 03, మూడవ జోనుకు 03, నాల్గవ జోనుకు 02, అయిదవ జోనుకు 08, ఆరవ జోనుకు 03, పి. డి.(యు.సి.డి.)నకు 01, ఇతరులు 01, మొత్తము 26 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను కమిషనర్ డా. జి. సృజన ప్రధాన కార్యాలయ విభాగపు ఉన్నతాధి కారులకు, జోనల్ కమిషనర్లకు పంపుతూ, స్వీకరించిన ఫిర్యా దులు 03 రోజులలో పరిష్కరించేందుకు గాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో...

ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటే శ్వరరావు, ఎగ్జామి నర్ ఆఫ్ అక్కౌంట్స్ వై. మంగపతిరావు, జె.డి.(అమృత్) విజయ భారతి, డి.సి.(ఆర్) ఎ.రమేష్ కుమార్, ఏ.డి.హెచ్. ఎం.దామోదరరావు, ఎఫ్.ఎ, ఏ.ఒ. మల్లికాంబ, ఏ.పి.డి. సూర్యకళ, డి.పి.ఓ. చంద్రిక, సి.పి. ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పదార్థాల ప్యాకెట్స్, పంపిణీ



భీమునిపట్నం : తగరపువలస జాతీయ రహదారి దారి తాటితురు కల్లాలు వద్ద ఉత్తరాది సంచార జాతుల పేదలకు సుమారు 100 మందికి ఆహార పదార్థాల ప్యాకెట్స్, మరియు 25 కుటుంబాలకు గోదుమపిండి, పంచదార, నూనె, టీ పొడి, సబ్బులు మొ,,కిరాణా సామాన్లు, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆర్థికసహాయంతో ఉచితముగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమములో ఫౌండేషన్ చైర్మన్ కం మేనేజింగ్ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కెఎస్ఎన్.మూర్తి, కె.శ్రీనివాసరావు, కె.వి భానోజి రావు, ఉసిరికల తాతాజీ, మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.2,00,000/- విరాళం





అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు గ్రామానికి చెందిన సిహెచ్.సుబ్ర హ్మణ్యం రాజు రూ.1,00,005/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీ తో వైశాఖ ఏకాదశి శుక్లపక్షము రోజున సీతారామరాజు, సత్యవతి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.

అదేవిధంగా పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి గ్రామానికి చెందిన బండారు. సుబ్బారావు, విజయ లక్ష్మి దంపతులు రూ 1,01,116/- విరాళమును పిఆర్వో కొండలరావు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సంద ర్భంగా దాతలు ఇద్దరి నీ పిఆర్వో కొండలరావు అభినందించారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

# పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారు

## వైసీపీ నాయకులు



భీమునిపట్నం : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వై సి పి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వీటిని చూసి టిడిపి నాయకులు ఓర్వ లేక చవకబారు విమర్శలు చేస్తున్నారని వైసీపీ సీనియర్ నాయకులు అన్నారు.గత ప్రభుత్వంలో పేద కుటుంబానికి ఇల్లు గానీ ఇంటి స్థలం గానీ ఇవ్వలేదని వైసి పీ ప్రభుత్వం తల పెట్టిన ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంకు మంచి పేరు వస్తాదని దురుద్దేసం తో టిడిపి నాయకులు కోర్టులో తప్పుడు కేసులు పెట్టారని వారే మళ్లీ విమర్శలు చేస్తున్నారని అన్నారు. వై సిపి నాయుకులు మైలపల్లి షణ్ముఖ రావు మాట్లాడుతూ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఏంతో శ్రద్ద తో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నారని ముఖ్యంగా సౌమ్య గిరి పై వెలసిన పురాతన లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయానికి ప్రభుత్వ పరంగా 75 లక్షలు మంజూరు చేయించారని ప్రస్తుతం పనులు వేగవంతం గా జరుగుతున్నాయని అన్నారు.అలాగే మూడవ వార్డ్ డ్రైన్ లు రోడ్ లు పనులు కూడా జరుగు తున్నాయ నీ అన్నారు. టిడిపి నాయకులు ఇల్లు పట్టాలు ఇవ్వకుండా పత్రాలు ఇచ్చారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.పట్టాలు ఇవ్వాలంటే కోర్టు లో కేసు ఉండడం వలన హామీ పత్రాలని ఇచ్చామని కోర్టు తీర్పు వచ్చాక అసలు పట్టాలను ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై సి పి సీనియర్ నాయకులు ఎస్ కరుణాకర్ రెడ్డి, ఎస్ రామునాయుడు, సి హెచ్ భాస్కర్ రెడ్డి, వాసుపల్లి కొండ బాబు, పిన్నింటి ఎర్ర య్య రెడ్డి, కొండ్రు రామసూరప్పుడు, ఆర్ ప్రభాకర్ నాయుడు, వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం లో రాష్ట్రస్థాయి క్రాఫ్ట్ మేళ పోటీలలో

# లక్ష్మీపురం హై స్కూల్ విద్యార్థులకు పతకాల పంట



రాష్ట్రస్థాయి విద్యార్థులతో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు

చోడవరం : పశ్చిమ గోదావరి జిల్లా అమలాపురంలో ఈ నెల 10 నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రాఫ్ట్ మేళా పోటీల్లో చోడవరం మండలం లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ పథకాలను సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి శేషగిరిరావు సోమవారం తెలిపారు. అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు క్రియేటివ్ ఆర్ట్స్ (అంజి ఆకొండి) పేరిట నిర్వహించిన ఈ పోటీలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 50 పాఠశాల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ పోటీలలో టాప్ 20 విభాగం ఉపాధ్యాయుల కేటగిరీలో లక్ష్మీపురం హై స్కూల్ క్రాఫ్ట్ టీచర్ గాడి సౌజన్య ప్రథమ స్థానంలో నిలచీ మొదటి బహుమతి సాధించగా, కాసల హరిని, కాసల క్యాతి, పినపోలు వైష్ణవి ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు సాధించారు. విజేతలను ప్రధానోపాధ్యాయులు వి వి శేషగిరిరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సిరి సోళ్ళ వరాహలు నాయుడు, మాజీ సర్పంచ్ సిరి సోలా ఆది గణపతి నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు శాస్త్రి, మల్లికార్జున్, సన్నీ బాబు తదితరులు అభినందించారు.

# మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



విశాఖపట్నం : విశాఖలో జరిగిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. కరోన సమయం,ఆపై ఆందోళన రేపుతున్న రక్త నిల్వలు తగ్గిపోతున్న తరుణంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బ్లడ్ డోనేషన్ క్యాంప్ లు నిర్వహిస్తున్నాయి. దింట్లో భాగంగా విశాఖలో మెగా రక్తదాన శిభిరాన్న వైజాగ్ ఎలైట్ అసోసియేషన్ రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి సహాకారంతో నిర్వహించింది.ఈ కార్యక్రమం విశాఖ లో ద్వారకానగర్ ఎయిర్ అండ్ గ్యాస్ కంట్రోల్ వద్ద విశాఖ రిఫ్రిజిరేషన్ & ఎయిర్ కండిషనిగ్ టెక్నిషన్ వెల్ఫేర్ అసోయేషన్ వారు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిదిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఏపీసీ ట్రాఫిక్ బాబూజీ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.ప్రస్తు త పరిస్థితిలో రక్తనిల్వలు పెంచుకోవా ల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వసుపల్లి గణేష్ కుమార్ చెప్పారు. ఆదిశగా స్వచ్ఛంద సంస్థలు రక్త దాన శిబిరాన్ని నిర్వహించడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు.ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

ఆలాగే మొల్లేటి వీర కుమార్ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్త దానం చేయడం వలన ఎంతో మంది ప్రాణాలు కాపాడవచనని అందువలన రక్త దానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో బెస్ట్ ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వీరవెంకట సత్యదేవ డిగ్రీ కళాశాలలో

# ఆన్‌లైన్ అడ్మిషన్స్ ప్రారంభం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం స్థానిక శ్రీ సత్యదేవ డిగ్రీ కళాశాల ఆన్లైన్ వెబ్ కోడ్ 20305.అయితే శ్రీ సత్యదేవ డిగ్రీ కళాశాల నందు బిఏ, బిఎస్సీ, బికాం, కోర్సులు కలవు.ఈ కళాశాల చాలా విశాలమైన,సువిశాలమైన పవిత్ర ప్రాంగణం,జాతీయ రహదారికి ప్రక్కన ఉన్న ఈ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లతో సమానంగా అతి తక్కువ ఫీజులు కంప్యూటర్ ల్యాబ్,ఫిజిక్స్ ల్యాబ్,కెమిస్ట్రీ,బాటనీ ల్యాబ్స్ మరియు టెక్స్ట్ బుక్స్,జనరల్ నాలెడ్జ్ బుక్స్ ఉండే గ్రంథాలయం కలదు.కావున విద్యార్థిని,విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగము చేసుకొని కళానందు ఆన్లైన్ అడ్మినిస్ట్రేషన్ వెబ్ కోడ్ నెం 20305 నందు ఈ నెల 17వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు.

# దేశంలోనే అమ్మఒడి పథకం ఆదర్శనీయం : ఎమ్మెల్యే గుడివాడ



అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించిన రెండవ విడత అమ్మవడి పథకం దేశంలోనే ఆదర్సనీయమైనదని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాధ్ అన్నారు. సోమవారం రెండవ విడత అమ్మఒడి కార్యక్రమాన్ని శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ , పార్లమెంటు సభ్యురాలు భీశెట్టి సత్యవతమ్మ , పార్లమెంటు పరిశీలకులు దాడి రత్నాకర్, అనకాపల్లి టౌన్ గర్ల్స్ హైస్కూల్ లో అమ్మఒడి కార్యక్రమం ప్రారంభిం చడం జరిగింది.. అమర్నాథ్ గారు మాట్లాడుతూ దేశంలో అమ్మఒడి పథకం ఆధర్శవంతమైన పథకం ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లలను చదివించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి అన్ని విధాల తగు సధుపాయాలను చేస్తున్నారు దీనికిముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన ౌండ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు... ఇంగ్లీషు మీడియంలో తమ పిల్లలు చదువుకోవాలని చేసిన సర్వేలో మెజారిటీకి తల్లిదండ్రులు ఓకే చెప్పారు..విధ్య కోసం గత ప్రభుత్వం 5 సంవత్సరాలో 3500 కోట్లు ఖర్చు చేసింది,వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే 25వేల కోట్ల రూపాయల పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డికి దక్కుతుంది వైయస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయి.. దేశంలో ఆధర్శవంతమైన కార్యక్రమాలను చేపట్టడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఎప్పుడు సిద్ధంగా ఉంటారని చెప్పడం ఈ కార్యక్రమంలో మందపాటి జానకిరామరాజు,డాక్టర్ విష్ణుమూర్తి, గొర్లి సూరి బాబు, ధివాకర్, హేమలత,జాజుల రమేష్-ప్రసన్న లక్ష్మి, పలకా రవి,రాంబాబు, కొణతాల భాస్కర్, సూరి శెట్టి రమణ అప్పారావు,కొణతాల మురళీకృష్ణ, శివ, రాజా సతీష్, ఉగ్గిన అప్పారావు, పాలమరశెట్టి మురళి, పిల్లలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి భవిష్యత్తు కోసమే అమ్మఒడి పథకం

**స్పీకర్ తమ్మినేని సీతారాం**




శ్రీకాకుళం : విద్యార్థుల మంచి భవిష్యత్తును అందించడమే అమ్మ ఒడి పథకం లక్ష్యమని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమ వారం రెండవ విడత జగనన్న అమ్మ ఒడి పథకం ఆమదాల వలస గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్స్ లో స్పీకర్ తమ్మినేని సీతారామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లా డుతూ, పోటీ ప్రపంచంలో మంచి విజ్ఞానాన్ని అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత ,స్థానంలో నిలచే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దాలన్నారు. పిల్లల శ్రేయస్సే ధ్యేయంగా అహర్నిశలు పని చేసేది అమ్మ మాత్రమే నని అన్నారు. ఇందు కోసమే అమ్మ పేరుతో అమ్మ ఖాతాలోకి అమ్మ ఒడి నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. నిరుపేద విద్యార్థుల అభివృద్ధి కోసం రూ.4,100 కోట్లతో ఫీజ్ రియంబర్స్ మెంట్ ఇస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మంచి వాతావరణాన్ని, కల్పించడం, యూనిఫారాలు, బూట్లు, స్కూల్ బ్యాగులు, బెల్టులు, అందిస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లీషు విద్యను అమలు చేస్తూ, మంచి భోజనాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. 31 లక్షల మందికి ఇంటి పట్టాలను ఇచ్చామని, వాహన మిత్ర, చేయూత పథకాల ద్వారా నిరుపేదలకు లబ్ది కలిగించడం జరుగుతున్నదన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి అంగన్వాడీ కేంద్రాలు ప్రి-ప్రైమరీ ఇంగ్లీషు మీడియం స్కూల్స్ క్రింద మార్చడం జరుగుతుందన్నారు. జిల్లాలో 3,48,331 మంది తల్లులకు నేరుగా ఒక్కొక్కరికి రూ.15 వేలు జమ ఇందులో వెయ్యి రూపాయలు మారగుదొడ్ల నిర్వహణ నిధికి జమ చేస్తారని తెలిపారు. పిల్లలను బడికి పంపే పని తల్లి తండ్రులదని ఒక రోజు పిల్లలు బడికి రాకపోతే తల్లి తండ్రులకు ఫోన్ లో మెసేజ్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. రెండు రోజులు రాకపోతే వారి యోగ క్షేమాలను అడిగి వారిని బడికి రప్పించే బాధ్యతను సచివాలయ వుద్యోగులు, వాలంటీర్లు తీసుకుంటారని తెలిపారు.

ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అమ్మఒడి ప్రారంభింగా జిల్లాలో ని అమ్మఒడి తల్లుల ఖాతాలకు అమ్మ ఒడి సొమ్ము జమ అయ్యింది.

ఈ కార్యక్రమంలో పాతపట్నం ఎం. ఎల్ ఏ . రెడ్డి శాంతి, ఎచ్చెర్ల ఎం,ఎల్ ఎ. గొర్లె కిరణ్ కుమార్, సంయుక్త కలెక్టర్ శ్రీరాములు నాయుడు, మున్సిపల్ కమీషనర్ రవి సుధాకర్, , డి ఈ ఓ కె. చంద్ర కళ, సర్వ శిక్ష అభయాన్ పి ఓ పి. వెంకట రమణ, తమ్మినేని చిరంజీవి నాగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి చేరిన టీడీపీ కార్యకర్తలు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం పైడిపాల గ్రామంలో టీడీపీకి చెందిన ముగ్గురు కార్యకర్తలు బీజేపీ పార్టీలోకి చేరారు. బీజేపీలోకి చేరిన టీడీపీ కార్యకర్తలు పురం రమణ, పనుపుల శ్రీను, పురం లోవరాజుకు మాకవరపాలెం మండలం బీజేపీ అధ్యక్షులు గవిరెడ్డి రఘు చక్రవర్తి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి మోర్చ అధ్యక్షులు బంగారు ఎర్రి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి రుత్తల బుచ్చెన్ననాయుడు, మండల ఉపాధ్యక్షుడు ఎర్రా కుల్లయ్య పాల్గొన్నారు.



# 40 మంది బైండోవర్ కేసులు

**మాకవరపాలెం ఎస్సై కరక రాము**



మాకవరపాలెం : గతంలో కోడిపందాలు, జూదాలు ఆడి పట్టుబడిన 40 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని మాకవరపాలెం ఎస్సై కరక రాము హెచ్చరించారు. మాట్లాడుతూ కోడిపందాలు, పేకాటతో పాటు అశ్లీల నృత్యాలు నిర్వహించడం చట్టవ్యతిరేకమన్నారు. గతంలో కోడిపందాలు, జూదాలు ఆడిన సుమారు 40 మంది వ్యక్తులను బైండోవర్ చేశామన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# కోవిడ్ వ్యాక్సిన్ పంపిణీకి పక్కా ఏర్పాట్లు చేయాలి : జె.నివాస్

శ్రీకాకుళం : జిల్లాలో కోవిడ్ వ్యాక్సిన్ పంపిణీకి పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అధికారులను ఆదేశించారు. కోవిడ్ వాక్సిన్ పంపిణీపై కలెక్టర్ కార్యాలయంలో వాక్సిన్ టాస్క్ ఫోర్స్ కమిటితో సోమ వారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వాక్సిన్ నిల్వ, రవాణా, బందోబస్తు తదితర అంశాలను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. వాక్సిన్ రవాణాకు వాహనాల అందుబాటు స్థితిని పరిశీలంచాలని ఆదేశించారు. ప్రభుత్వ సూచనలు, నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు జరగాలని పేర్కొన్నారు. వాక్సిన్ నిలువ చేయుటకు అన్ని ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేసారు. వాక్సిన్ నిలువ చేయు గదికి సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వెబ్ కు అనుసంధానం చేయాలని, రేయింబవళ్ళు బందోబస్తు ఉండాలని అన్నారు. మొదటి దశ, రెండవ దశ, మూడవ దశలలో వాక్సిన్ ఇచ్చే వారి జాబితాను సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్‌లకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు



గాజువాక : నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ సృజన, అడిషనల్ కమిషనర్ ఏ.వి. రమణి ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ లో జూనియర్ అసిస్టెంట్ లుగా విధులు నిర్వహిస్తున్నటువంటి 12 మంది సిబ్బందికి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతులు కల్పించారు. ఈ 12 మందికి అడిషనల్ కమిషనర్, ఏ. వి. రమణి చేతులమీదుగా వారికి సోమవారం పదోన్నతి సర్టిఫికెట్లను అందజేశారు. నగరంలోని నగరపాలక సంస్థ లో జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ జోన్ -4, అసిస్టెంట్ కమిషనర్ రామ్ నారాయణతో పాటు, జీవీఎంసీ మేనేజర్ అప్పలనాయుడు, విశాఖ జివిఎంసి సి సెక్షన్ సూపరిండెంట్ అహ్మద్ రియాజ్, రత్న రాజు తదితర సిబ్బందిలు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిర నిర్మాణంలో భాగస్వాములుకండి

**- ఆర్ఎస్ఎస్ సంభాఘ్ ప్రచారక్ జనార్ధన్**



గాజువాక: అయోధ్య రామజన్మభూమి నూతన రామాలయం నిర్మాణ నిధి సమర్పణ ఉద్యమం పై పాత గాజువాకలో గల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో (సుదా హొటల్ దగ్గర)సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని ఆలయాల పురోహితులు, వేధపండితులు, ఆలయ కమిటీ పెద్దలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, శ్రీరామ భక్తులు హాజరయ్యారు. సోమవారం జరిగిన

ఈ సమావేశంలో ముఖ్య అతిదిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయనగరం, విశాఖపట్నం జిల్లాల సంభాగ్ ప్రచారక్ పి.జనార్ధన్ ఏ విదంగా ప్రతి పౌరులను బాగస్వాములను చేయాలి, ఏ విదంగా నిధి సమర్పణ కార్యక్రమం ముందుకు తీసుకొని వెల్లాలనే విషయంపై దిశా నిర్దేశం చేసారు. జిల్లా అద్యక్షులు మేడపాటి.రవీంద్ర మాట్లాడుతూ అయోద్య శ్రీ రామ మందిర నిర్మాణ నిధి మహా ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని అన్నారు. గాజువాక బీజేపీ ఇంచార్జ్

కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు రామ భక్తులు ప్రతి ఇంటికి వస్తారని,భక్తులు తమకు తోచినంత 10 రూపాయల నుండి ఎంతైనా సమర్పించుకోవచ్చని, రసీదు కరపత్రం ఇస్తారని, 2023 కి భవ్యమైన రామ మందిరం నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా. గొర్లె.సత్యనారాయణ , గోలి.శంకరరావు,సిరసపల్లి .నూకరాజు,డా.శేషుప్రసాద్, గూటూరు .శంకరరావు, నాగేశ్వరరావు,బాటా.శ్రీను,పేర్ల.అప్పారావు,అమ్మ బాస్కర్ ,అప్పలరాజు, బొండా.శ్రీదేవి, యల్లాజీ ,జిలకర్ర.భువనేశ్వరి, రమణ,వర్రి. లలిత,బ్రాహ్మణ సంఘాల నాయకులు రవికుమార్ శర్మ,కళాకారుల సంఘం సెక్రటరీ జాన్సి, కల్చర్ ఫౌండేషన్ సెక్రటరీ పేర్ల.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పథకం లక్ష్యాలు సాధించాలి

**సంయుక్త కలెక్టర్ శ్రీరాములు నాయుడు**

శ్రీకాకుళం : ఉన్నతి పథకం లక్ష్యాలను సాధించాలని సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం డి.ఆర్.డి.ఎ. కార్యాలయపు సమావేశ మందిరంలో ఉన్నతి పథకం సమన్వయ కమిటీ సమావేశం జె.సి. శ్రీరాములు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉన్నతి పథకం లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధిహామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసిన వారికి శిక్షణ నివ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పథకంలో 2018-19, 2019-20 సంవత్సరములలో 100రోజులు పూర్తి చేసిన కుటుంబాలు 63425 వున్నాయని తెలిపారు. వీరందరికీ సీడాప్ శిక్షణా కేంద్రంలో శిక్షణ నివ్వడం జరుగుతుందని, ఉచిత రెసిడెన్స్ సౌకర్యంతో పాటు రోజుకు రూ.273/-లు శిక్షణా కాలంలో ఇస్తారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం 100రోజులు జరుగుతుందని తెలిపారు.

ఈ నెల 25 నుండి శిక్షణా కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా నీటి యాజమావ్య సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో యువతను సమాయత్తం చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి.శాంతిశ్రీ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.. కూర్మారావు, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లామేనేజర్ గోవిందరావు, జిల్లా జాబ్స్ మేనేజర్, డా చింతాడ రామ్మోహన్ రావు, నైరెడ్, ఆర్.సి.టి. ప్రతినిధులు పాల్గొన్నారు

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే పర్వత**



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజలకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ ముందుగా సంక్రాతి శుభాకాంక్షలు తెలియ జేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ ఈ సంక్రాతికి ప్రజలం దరూ సఖ సంతో షాలతో ఆనందంగా గడపా లని కోరారు.

# యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మి కు ‘సేవరత్న అవార్డ్ 2021’




గాజువాక: వుడా కాలనీ వినాయక్ నగర్ కు చెందిన ప్రముఖ న్యాయవాది, యాత కార్పొరేషన్ డైరెక్టర్ అయిన అండి బోయిన లక్ష్మి ను మదర్ తెరిసా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సేవ రత్న స్టేట్ అవార్డు 20 21 తో సత్కరించారు. సోమవారం గాజువాక లో జరిగిన కార్యక్రమంలో ఆమెకు శాలువవేసి,పుష్పగుచ్చాన్నిచ్చి సర్టిఫికెట్, మదర్ తెరిసా మెడల్ ను సంఘ ప్రెసిడెంట్ సిస్టర్ ఆసీస్ చేతుల మీదుగా ప్రముఖుల ఎదుట అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూ మదర్ తెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ తన సేవలను గుర్తించి సేవ రత్న అవార్డు ఇవ్వడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, దీంతో ఉత్సాహాన్ని , తన బాధ్యతను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హనుమంతరావు హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సత్యవతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండి బోయిన అప్పారావు, సంఘ సభ్యులు ఉన్నారు.

# నేటి మహిళలు సావిత్రిభాయ్‌పులే ను ఆదర్శంగా తీసుకోవాలి



కొత్తవలస : సావిత్రి భాయ్ పులే జయంతి వారోత్సవాలలో భాగంగా ఆమె సమాజానికి చేసినటువంటి సేవలను గుర్తుచేసుకుంటూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆమె చూపించిన బాటలో నడుస్తూ ఈ ఆంధ్ర రాష్ట్ర మహిళా మూర్తులకు యాభై శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, విద్యాభివృద్ధి కోసం పాటశాల భవనాలను ఆధునీకరనం చేసి , పిల్లలకు భోజన వసతులలో పోషకాహారాన్ని అందిస్తూ వారు చేస్తున్నటువంటి సమాజ సేవలో మేము కూడా భాగస్వాములమై సోమవారం కొత్తవలస మండలం , బలిగట్టం గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ అందజేయడం జరిగింది. మరియు ఆ గ్రామం లో గల కొంత మంది మహిళలకు చీరలు పంపిణి చేయడం కూడా జరిగింది. విశాఖ పార్లమెంటు బిసి విభాగం అధ్యక్షులు మరియు డైరెక్టర్ రాష్ట్ర అయ్యారక వెల్ఫేర్ కార్పొరేషన్ అయిన కంట్రెడ్డి రామన్న పాత్రుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు కె.సన్యాసి పాత్రుడు , గ్రామ పెద్దలు మున్సబ్ గారు , లెంక ఈశ్వర్ రావు , లంక శంకర్ మొదలగువారు కూడా పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై జాప్ నిరంతర పోరు

కాకినాడ : జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు పోరాడ ుతూనే ఉంటామని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) జాతీయ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ అన్నారు జాబ్ 14వ ద్వైవార్షిక సమావేశం సందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల్లో జూన్ నెల మీటింగ్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో నాలుగవ స్తంభమైన ప్రెస్ సంక్షేమం ప్రభుత్వాలు పైనే ఆధారపడి ఉందని వారిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వాలు ఆయన సూచించారు.

ఈ సమావేశం కాకినాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో జాప్ తూర్పుగోదావరి జిల్లా సభ్యుల మధ్య ఉత్సాహంగా సాగింది.

# కుంభమేళాలో విశాఖ శ్రీ శారదాపీఠం సేవలు




విశాఖపట్నం : త్వరలో హరిద్వార్ వేదికగా ప్రారంభం కానున్న కుంభమేళాలో విశాఖ శ్రీ శారదాపీఠం సేవలను అందించనుంది. దక్షిణాది రాష్ట్రాల నుంచి హరిద్వార్ వెళ్లే భక్తుల కోసం విశేష సేవలను అందించడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ విషయమై ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్ తో ఉత్తర పీఠాధిపతులు స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి చర్చించారు. ఈ మేరకు సోమవారం అక్కడి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని డెహ్రాడూన్ లో కలిసారు. విశాఖ శ్రీ శారదాపీఠం తరపున భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించదలచినట్టు సీఎస్ కు వివరించారు. సేవా కార్యక్రమాలపై విశాఖ శ్రీ శారదాపీఠంతో సమన్వయం చేసుకోవాలని మేళా అధికారిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్ విశాఖ శ్రీ శారదాపీఠంతో ఉత్తరాఖండ్ రాష్ట్రానికి ఎంతో అనుబంధ ముందని అన్నారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వామీజీలు ఏటా ఉత్తరాఖండ్ వేదికగా చేసే చాతుర్మాస్య దీక్షను గుర్తుచేసుకున్నారు. కుంభమేళాలో సేవాకార్యక్రమాల విషయమై చర్చించేందుకు ఉత్తరాఖండ్ వెళ్లిన స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వేకువజామున రిషికేష్ లో గంగాతీరాన అనుష్టానం చేసుకున్నారు. ఆ తర్వాత వీరభద్ర మందిర్ ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి డెహ్రాడూన్ వెళ్ళారు. అక్కడ ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి రావత్ సలహాదారులు కేఎస్ పన్వర్, స్పెషల్ సెక్రటరీ డాక్టర్ ప్రగ్ దకాటేలు స్వామి స్వాత్మానందేంద్రను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. విశాఖ శ్రీ శారదాపీఠం కుంభమేళాలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చారు.



# అమూల్యకు పైల శివతేజ మెమోరియల్ ఎక్సలెన్స్ అవార్డు

## అవార్డు అందించిన ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం : ఏడేళ్లుగా ఇంటర్, ఎంసెట్ లో ప్రతిభ కనపరచిన వారికి పైల శివతేజ మెమోరియల్ ఎక్స్ లెన్స్ అవార్డు ను శివతేజ స్మారకార్థం ఆయన తండ్రి పైల దివాకర రావు అంది స్తున్నారు. ఈ ఏడాది సీనియర్ జర్నలిస్టు, సాక్షి టీవీ బ్యూరో చీఫ్ రామచందర్ రావు కుమార్తె అమూల్యకు బహూకరించడం జరిగింది. ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన జర్నలిస్ట్ పిల్లలకు బహూకరించే ఈ అవార్డును ఈ సంవత్సరం శివతేజ ఫౌండేషన్ తరుపున అమూల్యను ఎంపిక చేయడం జరిగింది. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అవార్డులు మరియు స్కాలర్షిప్పుల కార్యక్రమాన్ని ప్రతిభకు పురస్కారం పేరుతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ విజయ సాయి రెడ్డి అమూల్యకు అందజేశారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వివి రమణమూర్తి, వైజాగ్ జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి దుర్గారావు, అవార్డుల కమిటీ చైర్మన్ నాగరాజు పట్నాయక్ శివతేజ ఫౌండేషన్ ప్రతినిధి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతుల మీదుగా విజయభాను క్యాలెండర్ ఆవిష్కరణ...

పాడేరు : ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి చేతుల మీదుగా విజయ భాను క్యాలెండర్ ఆవిష్కరణ... సమస్యలు వెలుగులోకి పెట్టి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వాస్తవ కథనాలు ప్రస్తావిస్తూ దూసుకుపోతున్న విజయ భాను పేపరు ఇక పైన కూడా వాస్తవాలు వెలుగులోకి తెచ్చి మంచి కథనాలు వాస్తవాలు రాయాలని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ సి పి అరకు పార్లమెంట్ విద్యార్థి విభాగం నాయకుడు సురేష్ కుమార్. స్వామి. (విజయ్‌భాను) రిపోర్టర్ మహేష్. తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు విస్తరణకు అవసరమైన భూమిని అప్పగించాలి

## జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్ ఆదేశం



విశాఖపట్నం : ఎన్.హెచ్.-16 రోడ్ నుండి విశాఖ వ్యాలీ పాఠశాల ముందు గా బీచ్ ను కలిపే రోడ్ విస్తరణ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ సోమవారం విశాఖ వ్యాలీ పాఠశాలను సందర్శించారు.

రోడ్ విస్తరణకు ఎంత భూమి సరిపోతుందో అంత భూమిని కు అప్పగించాలని విశాఖపట్నం ఆర్డిఓ, విశాఖ వ్యాలీ పాఠశాల ప్రిన్సిపల్ లను జిల్లా కలక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఎ కమీషనర్ కోటీశ్వరరావు, ఆర్డిఓ పెంచల కిషోర్, విశాఖ వ్యాలీ పాఠశాల ప్రిన్సిపల్ విశాఖ రూరల్ తహసీల్దార్ నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రితో మంత్రి బుగ్గన భేటీ

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించారు. అనంతరం బుగ్గన మీడియాతో మాట్లాడుతూ.. 'కరోనా నేపథ్యంలో రాష్ట్రానికి త్వరగా నిధులు ఇవ్వాలని కోరాం. విభజన చట్టం ప్రకారం రావాల్సిన రెవెన్యూ లోటు పూరించాలని తెలిపాం. పోలవరంపై గత ప్రభుత్వ పొరపాట్లను సరి చేస్తున్నాం. పోలవరంపై చంద్రబాబు తప్పుడు ఒప్పందాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం లైఫ్‌లైన్' అన్నారు బుగ్గన. అలానే ఎస్‌ఈసీ నిమ్మగడ్డకి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టు వెల్లడించిన తీర్పు కరోనా వారియర్స్ విజయమన్నారు బుగ్గన. ప్రజల ప్రాణాలు ముఖ్యమా?.. ఎన్నికలు ముఖ్యమా అని ప్రశ్నించారు. ఆర్టికల్ 14, 21కి విరుద్ధంగా ఎన్నికల షెడ్యూల్ ఉందన్నారు.

# ముందే సంక్రాంతిని తెచ్చిన స్వాతి ప్రమోటర్స్

- పౌష్య లక్ష్మిని స్వాగతించిన ఎండి రమేష్ రెడ్డి(ఆర్ఆర్)
- ముగ్గుల పోటీ విజేతలను అభినందించిన ఛైర్మెన్ కృష్ణారెడ్డి
- శోభను పంచిన గంగిరెద్దు.. హరిదాసు సందడి



విశాఖపట్నం: తెలుగు సంస్కృతిని అందరూ పాటించి ముందు తరాలకు సంపదగా అందివ్వాలని స్వాతి ప్రమోటర్స్ ఎండీ రమేష్ రెడ్డి (ఆర్ఆర్) భావించారు. సంక్రాంతి నేపద్యంలో స్వాతి ప్రమోటర్స్ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో మహిళలకు రంగవల్లులు (ముగ్గుల ) పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతిగ 10వేలు , ద్వితీయ బహుమతిగా 5వేలు, తృతీయ బహుమతిగా 3వేలు అందజేశారు.

ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2020 కరోనా పెట్టిన ఇబ్బందులను అధిగమించి సంక్రాంతి పండుగ అందరికీ క్రాంతి ని , కలిమినీ ఇవ్వాలని ఆశించారు. ఛైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది అందరికి మంచి జరగాలని ఆశించారు. పౌష్య లక్ష్మి ఆశీర్వాదంతో మంచి ఘనమైన జీవితాలను పొందాలని ఆశించి ఆశీర్వదించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ భోగి., సంక్రాంతి, కనుమ పండుగలు ప్రతి ఒక్కరికీ శోభాయమాన జీవితాలను ఇవ్వగలవని ఆశించారు. ముగ్గులపోటీ

జేతలైన డి. అంజని , ఎన్ పద్మిణి , రేలంగి పూర్ణిమ లు వరుసగా ప్రథమ , ద్వితీయ, తృతీయ బహుమతుల విజేతలుగా నిలిచి

నగదు ప్రోత్సాహాలను అందజేశారు. గంగిరెద్దు, సన్నాయి , డోలు , హరిదాసులు కార్యక్రమంలో సందడి చేశారు. పౌష్య లక్ష్మీ ఆశీర్వాదం అందరికీ అందించారు. గంగిరెద్దుతో పీట ఆట ఆడించి పల్లెటూరి జ్ఞాపకాలను స్వాతి ప్రమోటర్స్ కార్పొరేట్ సంస్థ ప్రాంగణంలో సోమవారం పంచారు.



# 16తేదీ నుండి కోవిడ్-19 వాక్సిన్

## - జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లాలో మొదటి విడత గా ఈ నెల 16తేదీన కోవిడ్-19 వాక్సిన్ వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ తెలిపారు. ఈ విషయమై సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేక్సిన్ మొదటగా ఆరోగ్య కార్యకర్తలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో పని చేస్తున్న సిబ్బంది, అన్ని తరగతుల ఉద్యోగులకు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో 32 కోవిడ్-19 వాక్సిన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, మొత్తం 36,694 మంది అధికారులు, సిబ్బందికి వాక్సిన్ వేస్తారన్నారు. రెండవ విడత లో భాగంగా రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, పంచాయతి రాజ్ సిబ్బంది, మూడవ విడతలో సాధారణ ప్రజలు 50 సంవత్సరాలు దాటిన, 50 సంవత్సరాల లోపు అనుబంధ అనారోగ్య సమస్యలున్న వ్యక్తులకు కూడా వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏ ఒక్క ఆరోగ్య కార్యకర్త కూడా తప్పి పోకుండా అందరి పేర్లను నమోదు చేసి ఒకసారి పరిశీలించుకోవల్సిందిగా ఆదేశించారు. ఏమైనా అసాధారణ లక్షణములు బయటపడినట్లయితే వెంటనే చికిత్స కొరకు అవసరమైన మందుల కిట్లు (ఎ.ఇ.ఎఫ్.ఐ.కిట్లు) సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము స్థాయిలో 2 ప్రత్యేక పడకలు, కమ్యూనిటీ ఆసుపత్రిలో 10, ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి లలో 20 ప్రత్యేక పడకలుతో పాటు అన్ని విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసర సేవల కొరకు అంబులన్స్ లు సిబ్బంది సిద్ధంగా వుండాలన్నారు.

ప్రతి కేంద్రమునకు ఒక ప్రత్యేక అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమించారు. నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారులు, డివిజనల్ స్థాయిలో రెవిన్యూ డివిజనల్ అధికారులు పూర్తిగా నిమగ్నమై పనిచేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతములలో గల 5 కేంద్రములుకు పర్యవేక్షణ అధికారులుగా ఆర్డీవో పాడేరు వారిని నియమించారు. జి.వి.ఎం.సి.కి కమిషనర్ జి.సృజన, గిరిజన ప్రాంతానికి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మొత్తం జిల్లా పర్యవేక్షణకు జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.వి. సుధాకర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.ఎస్.సూర్యనారాయణ లను నియమించారు.

# టీటీడీ హిందూ ధార్మిక కార్యక్రమాలు బాగున్నాయి

## - అభినందించిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

విశాఖపట్నం : హిందూ ధర్మ ప్రచారం కోసం టీటీడీ చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అభినందించారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. స్వామివారి ప్రసాదం,నూతన సంవత్సరం డైరి, క్యాలెండర్ అందించి మంత్రిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి టీటీడీ ధార్మిక కార్యక్రమాల గురించి చైర్మన్ ని అడిగారు. హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఇటీవల టీటీడీ ప్రారంభించిన గుడికో గోమాత గురించి సుబ్బారెడ్డి మంత్రికి వివరించారు. ఢిల్లీలో కూడా ఇటీవల ఈ కార్యక్రమం ప్రారంభించామని, దేశ వ్యాప్తంగా అమలు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని చైర్మన్ వివరించారు. తమ పాలక మండలి మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తోందని సుబ్బారెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.

హిందూ ధర్మ ప్రచారానికి టీటీడీ చేపట్టిన కార్యక్రమాలు బాగున్నాయని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సుబ్బారెడ్డి ని అభినందించారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com